# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 302, | పేజీలు -12 | ఆదివారం - 07 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## మోదీ-ట్రంప్ బంధం చాలా ప్రత్యేకం: కేంద్ర మంత్రి జైశంకర్



- అమెరికాతో భాగస్వామ్యానికి ప్రధాని అధిక ప్రాధాన్యం
- ఇటీవల మోదీని 'మిత్రుడు' అని పొగిడిన ట్రంప్
- వాణిజ్య ఉద్రిక్తతల నడుమ ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యం
- భారత దిగుమతులపై అమెరికా 50 శాతం టారిఫ్‌ల విధింపు

న్యూఢిల్లీ : భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు మిగతా..2లో

## చారిత్రక ఎర్రకోట ప్రాంగణంలో భారీ చోరీ



- ఎర్రకోటలో భారీ చోరీ.. కోటి రూపాయల బంగారు కలశం మాయం!
- లోక్‌సభ స్పీకర్ హాజరైన జైన మత కార్యక్రమంలో ఘటన
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి గుర్తింపు
- చారిత్రక కట్టడం వద్ద భద్రతా లోపాలపై తీవ్ర విమర్శలు
- త్వరలోనే నిందితుడిని అరెస్ట్ చేస్తామన్న పోలీసులు

## భారత్ కు విజయ్ మాల్యా, నీరవ్ మోదీ..! తీహార్ జైలును పరిశీలించిన యూకే టీమ్



ఢిల్లీ : బ్యాంకులకు రూ. వేల కోట్లు ఎగవేసిన బిలియనీర్లు విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, సంజయ్ భండారీలు భారత్ నుంచి పారిపోయి ప్రస్తుతం యూకేలో తలదాచుకున్న విషయం తెలిసిందే. అయితే వీరిని స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో కీలక ముందడుగు పడింది. యూకే నుంచి వచ్చిన మిగతా..2లో

## తన గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందన



- మోదీ గొప్ప ప్రధాని అంటూనే, ఆయన చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్
- మోదీతో స్నేహం ఎప్పటికీ కొనసాగుతుందని వ్యాఖ్య
- ట్రంప్ సానుకూల దృక్పథాన్ని అభినందించిన మోదీ

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు మోదీని గొప్ప ప్రధానమంత్రి అంటూ ప్రశంసించిన ఆయన, మిగతా..2లో

# బీఆర్ఎస్‌లో భూకంపం..

# కేసీఆర్‌కు కోలుకోలేని దెబ్బ?

## రాష్ట్ర సాధనలో చరిత్ర సృష్టించిన నాయకుడు



- సొంత కుమార్తె నుంచి వచ్చిన ఎదురుదాడితో మానసికంగా, రాజకీయంగా ఒత్తిడిలో పడ్డారు
- కేసీఆర్‌కు ఈ ఎపిసోడ్ కేవలం రాజకీయ సమస్య కాదు, వ్యక్తిగతంగా కూడా ఒక భారీ దెబ్బ.
- మూడు నెలలపాటు ఆలస్యం చేయడం పార్టీలో నియంత్రణ కోల్పోయినట్లు సంకేతాలు
- కవిత తిరుగుబాటు, సస్పెన్షన్ వంటి ఘటనలు ఆయన నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తాయి.

: బీఆర్ఎస్‌లో కలకలం రేపిన పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుగుబాటు, సస్పెన్షన్, ఆ పార్టీలో అంతర్గత కలహాలు ఒక్కసారిగా పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయి. కేసీఆర్, ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని జనంలోకి తీసుకెళ్లి, రాష్ట్ర సాధనలో చరిత్ర సృష్టించిన నాయకుడు, మిగతా..2లో

## హైదరాబాద్ కేంద్రంగా భారీ డ్రగ్స్ రాకెట్.. ఛేదించిన పోలీసులు



- చర్లపల్లి ఫ్యాక్టరీపై ముంబై పోలీసుల మెరుపుదాడి
- రూ. 12,000 కోట్ల విలువైన మెఫెడ్రోన్ స్వాధీనం
- ఫ్యాక్టరీ యజమాని సహా 12 మంది అరెస్ట్
- వాఘ్దేవి ల్యాబ్స్ పేరుతో నకిలీ లైసెన్స్‌తో దందా
- పలు రాష్ట్రాలకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తింపు

హైదరాబాద్ : హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను ముంబై పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న ఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ. 12,000 కోట్ల విలువైన మిగతా..2లో

## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు..

## ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం



- ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం
- హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు
- భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం
- భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ మిగతా..2లో

## అభివృద్ధి..సంక్షేమం రెండు జోడెద్దుల్లా పాలన



వనపర్తి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా, జోడెద్దుల్లా నడుస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, యువజన-క్రీడల, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి ఎమ్మెల్యే మిగతా..2లో

## మరో ఆందోళనకు సిద్ధమైన వైసీపీ..

# 9న అన్నదాత పోరు

- యూరియా కొరత, రైతుల సమస్యలపై నిరసనలకు పిలుపు
- ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత ఆందోళనలు
- ప్రభుత్వ వైఫల్యం వల్లే ఎరువుల కొరత అన్న సజ్జల



అమరావతి : రాష్ట్రంలో యూరియా కొరత, రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ ఆందోళనకు సిద్ధమైంది. 'అన్నదాత పోరు' పేరిట ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా మిగతా..2లో

## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు



- యువతలోని సృజనను షార్ట్ ఫిల్మ్‌లు వెలికి తీస్తున్నాయన్న నిమ్మల
- లఘు చిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తున్నాయని వ్యాఖ్య
- షార్ట్ ఫిల్మ్‌లు కొత్త టాలెంట్‌కు మంచి అవకాశమన్న మంత్రి
- లఘు చలనచిత్ర పోటీల ద్వారా సృజనాత్మకతను వెలికి తీయొచ్చు: మంత్రి నిమ్మల

## చంద్రబాబు ట్వీట్ ఎక్కడికో తీసుకెళ్లింది..

# దశ, దిశ మారిపోయింది!

## చంద్రబాబు ట్వీట్ తర్వాత అమెరికా నుంచి ఓ ఎన్ఆర్ఐ వచ్చి...

- చంద్రబాబు చేసిన ట్వీట్ కారణమని టీచర్స్ డే సందర్భంగా వెల్లడి
- ఆ స్థాయిలో ఫాలోవర్లు రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ట్వీట్ కారణం
- ప్రభుత్వ పాఠశాల టీచర్ శ్రమను గుర్తించి విరాళాల ద్వారా స్కూల్ రూపురేఖలే మార్చేశారు.
- యూట్యూబ్ లో అప్ లోడ్ చేస్తే 100 దేశాల్లోని తెలుగు ప్రజలు ఆ చానల్ ను ఫాలో
- ఆ టీచర్ తన సక్సెస్ స్టోరీ చెబుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కూడా ముగ్ధులై ఆసక్తిగా విన్నారు.



: సోషల్ మీడియా ఎంత శక్తిమంతమైనదో నిరూపించే కథ ఇది.. సోషల్ మీడియాను మంచిగా వాడితే ఎలాంటి ఫలితాలు వస్తాయనేదానికి ఈ కథనమే ఓ నిదర్శనం. పిల్లలకు అర్థమయ్యేలా లెక్కలు సబ్జెక్టును బోధించేందుకు ఓ టీచర్ వీడియోలు రూపొందించి, యూట్యూబ్ లో అప్ లోడ్ చేస్తే 100 దేశాల్లోని తెలుగు ప్రజలు ఆ చానల్ ను ఫాలో అవుతూ, తమ పిల్లల సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు.

## చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత



- చంద్రగ్రహణం కారణంగా తిరుమల ఆలయం మూసివేత
- భక్తులకు 15 గంటల పాటు నిలిచిపోనున్న దర్శనం
- ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు తాత్కాలికంగా రద్దు
- ఎల్లుండి ఉదయం నుంచి యథావిధిగా దర్శనాలు
- ప్రయాణ ప్రణాళికలు మార్చుకోవాలని భక్తులకు టీటీడీ సూచన

తిరుమల : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేసింది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న (రేపు) శ్రీవారి ఆలయ ద్వారాలను మిగతా..2లో

## మోదీ-ట్రంప్ బంధం చాలా ప్రత్యేకం: కేంద్ర మంత్రి జైశంకర్

మొదటి పేజి తరువాయి

ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ జైశంకర్ ఈ విషయంపై స్పందించారు. "అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోదీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి" అని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని 'తన మిత్రుడు', 'గొప్ప ప్రధాని' అని ప్రశంసించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో పాటు ఇతర అంశాలను చూపుతూ, అమెరికా ఇటీవల భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది "అన్యాయమైనది, అహేతుకమైనది" అని వ్యాఖ్యానించింది.

## చారిత్రక ఎర్రకోట ప్రాంగణంలో భారీ చోరీ

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత పటిష్ఠమైన భద్రత ఉండే చారిత్రక ఎర్రకోట ప్రాంగణంలో భారీ చోరీ జరిగింది. జైనుల మతపరమైన కార్యక్రమంలో ప్రదర్శనకు ఉంచిన దాదాపు కోటి రూపాయల విలువైన బంగారు కలశాన్ని దుండగులు అపహరించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ముఖ్య అతిథిగా హాజరైన సమయంలోనే ఈ ఘటన జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. ఎర్రకోటలో ప్రస్తుతం జైనుల 'దశలక్షణ మహాపర్వం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ వేడుకల కోసం ప్రముఖ వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ తన పూజలో ఉపయోగించే విలువైన కలశాన్ని తీసుకొస్తున్నారు. సుమారు 760 గ్రాముల బంగారం, 150 గ్రాముల వజ్రాలు, కెంపులు, పచ్చలతో పొదిగిన ఈ కలశం అందరినీ ఆకర్షిస్తోంది. ఈ వారం ప్రారంభంలో జరిగిన ఒక రోజు కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పాల్గొన్నారు. ఆయనకు స్వాగతం పలికే ఏర్పాట్లలో సిబ్బంది నిమగ్నమై ఉన్న సమయంలో ఏర్పడిన సందడిని ఆసరాగా చేసుకుని, వేదికపై ఉన్న కలశాన్ని గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించాడు. కార్యక్రమం తిరిగి ప్రారంభమయ్యాక కలశం కనిపించకపోవడంతో నిర్వాహకులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు, సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఈ ఫుటేజీలో ఒక అనుమానిత వ్యక్తి కదలికలను గుర్తించినట్లు తెలిపారు. నిందితుడిని గుర్తించామని, త్వరలోనే అరెస్టు చేసి కేసును ఛేదిస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 9 వరకు జరగనున్న ఈ కార్యక్రమం నేపథ్యంలో జరిగిన ఈ చోరీ, ఎర్రకోట భద్రతా ఏర్పాట్లపై మరోసారి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. స్వాతంత్ర్య దినోత్సవాన ప్రధాని జెండా ఎగురవేసే ఈ చారిత్రక ప్రదేశంలో భద్రతా లోపాలు బయటపడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని రోజుల క్రితమే స్వాతంత్ర్య దినోత్సవ భద్రతా డ్రిల్‌లో భాగంగా పెట్టిన డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమైనందుకు ఏడుగురు పోలీసు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే.

## భారత్ కు విజయ్ మాల్యా, నీరవ్ మోదీ..! తీహార్ జైలును పరిశీలించిన యూకే టీమ్

మొదటి పేజి తరువాయి

ఓ టీమ్ తాజాగా దిల్లీలోని తీహార్ జైలును పరిశీలించింది. విజయ్ మాల్యా, నీరమ్ మోదీ లాంటి వ్యక్తులు ఈ జైలులో ఉండగలరా అని పరిశీలన చేసింది. అయితే ఇదే విషయంపై భారత ప్రభుత్వం యూకే టీమ్ కు కీలక హామీ ఇచ్చింది. వారి భద్రత, సౌకర్యాలకు భారత్ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది. బ్యాంకులకు రూ. వేల కోట్ల రుణం ఎగ్గొట్టి దేశం విడిచి పారిపోయి బ్రిటన్ లో తలదాచుకుంటున్నారు ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా , నీరవ్ మోదీ, సంజయ్ భండారీ. అయితే వీరిని స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. యూకే అధికారులు దిల్లీలోని తీహార్ జైలును సందర్శించారు. జైలులో భద్రత, ఖైదీలకు అందించే సౌకర్యాలను సమీక్షించింది. తీహార్ జైలులో ఉన్న సౌకర్యాలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినవేనని బ్రిటన్ అధికారులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా , నీరవ్ మోదీ, సంజయ్ భండారీలను యూకే ప్రభుత్వం భారత్ కు అప్పగించేందుకు కీలక ముందడుగు పడినట్లుగా భావించవచ్చు. ఇదే విషయంపై భారత ప్రభుత్వం యూకే టీమ్ కు కీలక హామీ ఇచ్చింది. వారి భద్రత, సౌకర్యాలకు భారత్ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు భారత జైళ్లలో భద్రతా వివరాలను యూకే టీమ్ కు వివరించారు. ఇక భారత్ లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేసిన విజయ్ మాల్యా 2016లో లండన్ పారిపోయాడు. అలాగే పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు రూ.14 వేల కోట్ల రుణం ఎగవేసిన నీరవ్ మోదీ ఉదంతం 2018లో వెలుగులోకి వచ్చింది. అతను కూడా విదేశాలకు పారిపోయాడు. ఇక ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తోంది. కేసు దర్యాప్తులో భాగంగా నీరవ్ మోదీ ఆస్తులను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ ఆర్థిక నేరగాళ్లను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది.

## చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

మొదటి పేజి తరువాయి

దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా, భక్తులకు దాదాపు 15 గంటల పాటు స్వామివారి దర్శన భాగ్యం ఉండదని స్పష్టం చేసింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3:30 గంటల నుంచి, మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఆలయం మూసివేత కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయతీ. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆలయం మూసివేత సందర్భంగా అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సిఫార్సు లేఖలపై జారీచేసే దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మార్పుల దృష్ట్యా, తిరుమలకు యాత్ర పెట్టుకున్న భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వీలైతే, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవడం మంచిదని సూచించింది. గ్రహణం ముగిసిన తర్వాత, సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం నుంచి ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, దర్శనాలను యథావిధిగా పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు

అమరావతి : లఘు చలనచిత్ర పోటీల ద్వారా సామాన్య ప్రజల్లో దాగివున్న సృజనాత్మ కథను వెలికి తీయవచ్చని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 4వ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కలలకు పుట్టిల్లు అయినా పాలకొల్లులో ఎంతో మంది కళాకారులు పాలకొల్లు కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఉందన్నారు. భావితరాలకు కూడా ఈ ఘనతను అందించాలనే ఉద్దేశంతో లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. సమాజంలో సమస్యలు చూపించడం, పరిష్కార మార్గాలు తెలియజేయడం ద్వారా లఘు చలనచిత్రాలు ప్రజాదారణ పొందుతాయన్నారు. తక్కువ నిడివి గల ఈ లఘు చలనచిత్రాలను చూడడం ద్వారా ఆయురారోగ్యాలు సంక్రమిస్తాయని అన్నారు. ఎంతోమంది నటీనటులు తెర పైకి రావడానికి ఇదో వేదికని చెప్పారు. ప్రశాంత వర్మ కూడా ఈ వేదిక ద్వారా తెరపైకి రావడం ఈ లఘు చలనచిత్రాల ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ఫిలింనగర్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీ చేగుండు వెంకట హరి రామ జాగయ్యను మంత్రి రామానాయుడు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రేలంగి నరసింహారావు, రాజా వనం రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు,యూ కబర్ధి,కేసు రాజు రాంప్రసాద్, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, జి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు.. ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం



మొదటి పేజి తరువాయి

హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది.

# చంద్రబాబు ట్వీట్ ఎక్కడికో తీసుకెళ్లింది.. దశ, దిశ మారిపోయింది!

మొదటి పేజి తరువాయి

అంతేకాకుండా యూట్యూబ్ లో ఆ వీడియోలను చూసిన ఎన్ఆర్ఐలు చానల్ నిర్వాహకురాలైన ప్రభుత్వ పాఠశాల టీచర్ శ్రమను గుర్తించి విరాళాల ద్వారా స్కూల్ రూపురేఖలే మార్చేశారు. ఈ సక్సెస్ స్టోరీలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఓ ట్వీట్ కీలకంగా మారడం విశేషం. టీచర్స్ డే సందర్భంగా వెలుగులోకి వచ్చిన ఈ అంశం ఉపాధ్యాయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. బంపర్ ఆఫర్ ప్రకటించిన మహీంద్రా! రాజమండ్రిలోని లాలా చెరువు మున్సిపల్ హైస్కూల్ ఆ నగరంలో ఉన్నవారికి తెలుసు.. కానీ, అక్కడ పనిచేస్తున్న మంగారాణి టీచర్ ను యావత్ ప్రపంచానికి పరిచయం చేసింది యూట్యూబ్. లాలా చెరువు మున్సిపల్ హైస్కూలులో టీచరుగా పనిచేస్తున్న మంగారాణి.. పిల్లల సందేహాలను నివృత్తి చేయడానికి చిన్నచిన్న వీడియోలు చేసేవారు. వాటి ద్వారా పిల్లలు బాగా చదువుకుంటుండటంతో ఆ వీడియోలను మిగతా ఉపాధ్యాయులతో పంచుకోవాలని యూట్యూబ్ లో అప్‌లోడ్ చేసేవారట.. ఇలా యూట్యూబ్ లో 2.38 లక్షల సబ్ స్క్రైబర్లను సాధించిన మంగారాణి.. 8 కోట్ల వ్యూస్ తో 100దేశాల్లో ఫాలోవర్లు ఉన్నట్లు వెల్లడించారు. అయితే తనకు ఆ స్థాయిలో ఫాలోవర్లు రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ట్వీట్ కారణమని టీచర్స్ డే సందర్భంగా వెల్లడించారు. డిజిటల్ కంటెంట్ ద్వారా పాఠాలు బోధిస్తున్న మంగారాణిని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. మొత్తం 175 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయగా, వేదికపై మాట్లాడే అవకాశం మాత్రం కేవలం ఆరుగురికే దక్కింది. వీరిలో మంగారాణి మాట్లాడిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. సుమారు 1500 వీడియోలు చేసిన తాను 40,000 మంది సబ్ స్క్రైబర్లను సాధించడానికి చాలా కష్టపడ్డానని చెప్పారు. అయితే అలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన యూట్యూబ్ చానల్ ను అభినందిస్తూ ట్వీట్ చేయడంతో ఒకేసారి సబ్ స్క్రైబర్ల సంఖ్య 2.38 లక్షలకు చేరిందని చెప్పారు. అంతేకాకుండా చంద్రబాబు ట్వీట్ తో ప్రపంచం మొత్తంమీద తెలుగు ప్రజలు జీవిస్తున్న 100 దేశాల్లో తన చానల్ ఫాలో అవుతూ పిల్లలను చదవిస్తున్నారని, అదే సమయంలో తమ పాఠశాలకు విరాళాలిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు ట్వీట్ తర్వాత అమెరికా నుంచి ఓ ఎన్ఆర్ఐ వచ్చి తమ పాఠశాలకు ప్రొజెక్టర్ బహూకరించారని, మరో ఎన్ఆర్ఐ లైబ్రరీ ఏర్పాటు చేశారని వివరించారు. ఇక తమ పాఠశాలలో వినూత్నంగా పాఠాలు బోధిస్తుండటంతో ప్రవేశాలు పెరిగడంతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు నుంచి పిల్లలను చేర్చుకోని ఫోన్లు వస్తున్నాయని వివరించారు. ఇలా ఆ టీచర్ తన సక్సెస్ స్టోరీ చెబుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కూడా ముగ్ధులై ఆసక్తిగా విన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీని వాడుకుంటే ఎంత అద్భుతమైన ఫలితాలు వస్తాయో మంగారాణి నిరూపించారని ప్రశంసించారు. ఏదిఏమైనా సోషల్ మీడియా వెర్రితలలు వేస్తున్న రోజుల్లో ఓ టీచర్ సరైన విధంగా వాడుకుని అద్భుత ఫలితం సాధించడం విశేషంగా చెప్పొచ్చని అంతా అభినందిస్తున్నారు.

# బీఆర్‌ఎస్‌లో భూకంపం..కేసీఆర్‌కు కోలుకోలేని దెబ్బ?

మొదటి పేజి తరువాయి



ఇప్పుడు సొంత కుమార్తె నుంచి వచ్చిన ఎదురుదాడితో మానసికంగా, రాజకీయంగా ఒత్తిడిలో పడ్డారు.

సొంత ఇంట్లో కుంపటి.. కవిత సస్పెన్షన్ బీఆర్ఎస్‌లో కేవలం ఒక క్రమశిక్షణా చర్య కాదు, అది పార్టీలోని అంతర్గత విభేదాలను బయటపెట్టిన ఒక రాజకీయ భూకంపం. కవిత, తన బంధువులైన హరీశ్‌రావు, సంతోష్‌కుమార్‌పై కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలు చేసి, ఈ ఆరోపణలు తన తండ్రి కేసీఆర్‌పై మచ్చ తెచ్చాయని ఆరోపించడం ద్వారా పార్టీలో గందరగోళం సృష్టించింది. ఈ ఆరోపణలు కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న విమర్శలకు బలం చేకూర్చాయి, దీంతో కేసీఆర్‌పై సీబీఐ దర్యాప్తు ఒత్తిడి మరింత పెరిగింది. కవిత గత మూడు నెలలుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ, హరీశ్‌రావు, సంతోష్ కుమార్‌తోపాటు కేటీఆర్‌పై కూడా విమర్శలు గుప్పించింది. ఆమె తన సోదరుడు కేటీఆర్‌ను 'పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించడంలో విఫలమయ్యాడు' అని ఆరోపించడం, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని విమర్శించడం బీఆర్ఎస్ నాయకత్వానికి సవాల్‌గా మారింది. ఈ పరిణామాలు కేసీఆర్‌ను సస్పెన్షన్ నిర్ణయం తీసుకునేలా ఒత్తిడి చేశాయి, కానీ ఈ చర్య తీసుకునే ముందు ఆయన మూడు నెలలపాటు ఆలస్యం చేయడం పార్టీలో నియంత్రణ కోల్పోయినట్లు సంకేతాలు ఇచ్చింది.

కేసీఆర్‌పై మానసిక ఒత్తిడి.. కేసీఆర్‌కు ఈ ఎపిసోడ్ కేవలం రాజకీయ సమస్య కాదు, వ్యక్తిగతంగా కూడా ఒక భారీ దెబ్బ. 70 ఏళ్లు దాటిన వయస్సులో, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఆయనకు, సొంత కుమార్తె నుంచి ఎదురుదాడి ఊహించని గాయం కలిగించింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని ఒక్కటిగా నడిపిన కేసీఆర్, ఇప్పుడు సొంత కుటుంబంలోనే విభేదాలను సమన్వయం చేయలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. కవిత ఆరోపణలు కేసీఆర్‌ను నేరుగా లక్ష్యం చేయకపోయినా, ఆమె హరీశ్‌రావు, సంతోష్ కుమార్‌పై చేసిన ఆరోపణలు కేసీఆర్ నాయకత్వంపైనే ప్రశ్నలు లేవనెత్తాయి. ఈ ఆరోపణలు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును మరింత ఊతం ఇచ్చాయి, దీంతో పార్టీ ఇమేజ్ దెబ్బతింది. మరోవైపు, కవిత సస్పెన్షన్ తర్వాత ఆమె తన ఎమ్మెల్సీ పదవితోపాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయడం బీఆర్ఎస్‌కు మరింత నష్టం కలిగించింది. ఆమె నడిపిస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా కొత్త రాజకీయ మార్గం ఎంచుకునే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇది బీఆర్ఎస్‌కు మరింత రాజకీయ నష్టాన్ని కలిగించవచ్చు.

'స్థానిక' ఎన్నికల వేళ సవాళ్లు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్‌కు కీలకం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత, పార్టీ ఇంకా బలమైన పునరాగమనం చేయలేకపోయింది. ఈ నేపథ్యంలో, కవిత సస్పెన్షన్, ఆమె రాజీనామా వంటి పరిణామాలు పార్టీ క్యాడర్‌లో గందరగోళం సృష్టించాయి. కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని రాజకీయ ఒత్తిడి పెంచుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు, కవిత ఆరోపణలు ఈ ఒత్తిడిని మరింత తీవ్రతరం చేశాయి. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తన పట్టు నిలబెట్టుకోలేకపోతే, పార్టీ నుంచి మరిన్ని ఫిరాయింపులు, తిరుగుబాట్లు జరిగే అవకాశం ఉంది. నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో కవిత ప్రభావం గణనీయంగా ఉన్నప్పటికీ, ఆమె సస్పెన్షన్ తర్వాత పార్టీ క్యాడర్‌లో నిరాశ, గందరగోళం వ్యాపించాయి. ఈ పరిస్థితుల్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వంటి నాయకులు పార్టీని ఒక్కటిగా ఉంచడం పెద్ద సవాల్‌గా మారింది.

వైభవం ఇక గతమేనా?

ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని ఒక తాకిడిలా నడిపించి, రాష్ట్ర సాధన సాధించిన కేసీఆర్, జాతీయ రాజకీయాల్లో కూడా ప్రభావం చూపారు. కానీ 2023 ఎన్నికల ఓటమి తర్వాత, ఆయన ప్రజల్లోకి రాకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం పార్టీ క్యాడర్‌లో నిరాశను కలిగించింది. ఇప్పుడు కవిత తిరుగుబాటు, సస్పెన్షన్ వంటి ఘటనలు ఆయన నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తాయి. కేసీఆర్ ఒకవైపు పార్టీని, మరోవైపు కుటుంబాన్ని సమన్వయం చేయడంలో విఫలమయ్యారా అన్న చర్చ జోరందుకుంది. కవిత సస్పెన్షన్‌తో ఆయన కఠిన నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఈ చర్య ఆలస్యమైందని, పార్టీలో నియంత్రణ కోల్పోయినట్లు సంకేతాలు ఇచ్చిందని విమర్శకులు అంటున్నారు. ఈ సంక్షోభం నుంచి బీఆర్ఎస్ బయటపడకపోతే, కేసీఆర్ గత వైభవం కేవలం చరిత్ర పుటల్లోనే మిగిలిపోయే ప్రమాదం ఉంది.



## తన గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందన

మొదటి పేజి తరువాయి

అదే సమయంలో ఆయన తీసుకుంటున్న కొన్ని చర్యల పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హుందాగా స్పందించారు. వివరాల్లోకి వెళితే, భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ మాట్లాడుతూ, "ఇరు దేశాల మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఎటువంటి ఆందోళన అవసరం లేదు. కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రమే మా మధ్య భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రధాని మోదీతో నా స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అయితే, "మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు" అని పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారు. ట్రంప్ అభిప్రాయాలను, రెండు దేశాల మధ్య సంబంధాల పట్ల ఆయనకున్న సానుకూల దృక్పథాన్ని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. భారత్, అమెరికా దేశాలు ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తున్నాయని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయని మోదీ పేర్కొన్నారు. ఇరు దేశాల నేతల మధ్య జరిగిన ఈ సంభాషణ, అంతర్జాతీయ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## మరో ఆందోళనకు సిద్ధమైన వైసీపీ.. 9న అన్నదాత పోరు

మొదటి పేజి తరువాయి



అన్ని ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పలువురు ముఖ్య నేతలతో కలిసి నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో రైతులను పూర్తిగా గాలికొదిలేసిందని తీవ్రంగా విమర్శించారు. జగన్ హయాంలో రైతులకు అందించిన ప్రయోజనాలను ఈ ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎరువుల కొరతను సృష్టిస్తోందని సజ్జల ఆరోపించారు. "కొరత లేదని చెబుతూనే రైతులను క్యూ లైన్లలో గంటల తరబడి నిలబెడుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు ఎరువులను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ మాఫియాను నడిపిస్తున్నారు" అని ఆయన విమర్శించారు. తమ సమస్యలపై ప్రశ్నించిన రైతులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై కూడా సజ్జల మండిపడ్డారు. "యూరియా వాడితే కేన్సర్ వస్తుందంటూ రైతులను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారు. సంక్షోభం సృష్టించి లబ్ధి పొందడమే చంద్రబాబుకు తెలుసు" అంటూ సజ్జల ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 9న తలపెట్టిన 'అన్నదాత పోరు'ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సజ్జలతో పాటు పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంపీ నందిగం సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కేంద్రంగా భారీ డ్రగ్స్ రాకెట్.. ఛేదించిన పోలీసులు

మొదటి పేజి తరువాయి



ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్‌ను, ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రకు చెందిన మీరా-భయందర్, వసాయి-విరార్ (%వీదీఎం%) పోలీసులు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢచారులను రంగంలోకి దించి వారాల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు. 'వాఘ్దేవి ల్యాబ్స్' అనే నకిలీ లైసెన్స్‌తో నడుస్తున్న ఈ ఫ్యాక్టరీలో అత్యాధునిక పరికరాలతో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడిలో ఫ్యాక్టరీ యజమాని, రసాయన నిపుణుడైన శ్రీనివాస్‌తో పాటు అతని సహచరుడు తానాజీ పాతే, ఓ విదేశీయుడు సహా మొత్తం 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ప్రాథమికంగా 100 గ్రాముల ఎండీ డ్రగ్, రూ. 25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీలో జరిపిన సోదాలలో డ్రగ్స్ తయారీకి వినియోగించే సుమారు 32,000 లీటర్ల రసాయనాలతో పాటు, భారీ ఉత్పత్తి యూనిట్లను కూడా సీజ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ నుంచి తయారైన మాదకద్రవ్యాలను మహారాష్ట్రతో పాటు అనేక ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇంత పెద్ద నెట్‌వర్క్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరికి సంబంధాలున్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# అభివృద్ధి..సంక్షేమం రెండు జోడెద్దుల్లా పాలన

మొదటి పేజి తరువాయి



తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి రెండు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఇంటి యజమానులకు వస్త్రాలను అందజేశారు.

పేదల గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు : పొంగులేటి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టిందని, కానీ పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై చొరవ చూపలేదని విమర్శించారు. ప్రజాప్రభుత్వం రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతో సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తోందన్నారు.

తొమ్మిది నెలల్లో రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణ మాఫీ, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వనున్నామని ప్రకటించారు. అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, 17 లక్షల పాత కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లను నమోదు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..

కేసీఆర్ మోచేతిపై బెల్లం పెట్టి నాకమని చెప్పే వ్యక్తి అని ఎద్దేవా చేశారు. విశాలమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తానని చెప్పి, పిట్టగూడు లాంటి ఇళ్లు ఇచ్చారని విమర్శించారు.

గత పాలకులు అప్పుల రాష్ట్రం వదిలి వెళ్ళగా, ప్రస్తుత ప్రభుత్వం ఆ భారాన్ని భరిస్తూనే హామీలను నెరవేర్చుతోందన్నారు. రాష్ట్ర యువజన-క్రీడల, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలా "మోఖాలు చూసి" ఇళ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తోందని తెలిపారు. పేదవాడు ఎండవానలకీ ఇబ్బంది పడకుండా స్వంత ఇంట్లో ఆనందంగా జీవించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

వనపర్తిలో 5999 ఇందిరమ్మ ఇండ్లు : కలెక్టర్ ఆదర్శ్

సురభి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. జిల్లాలో 6538 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 5999 ఇండ్ల నిర్మాణం చేపట్టి, 888 ఇండ్లు పూర్తి చేశామని తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.1.32 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎం.పి.పి కిచ్చారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్యశీల రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ ఎస్.ఈ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన మోడీ



**అమరావతి,:** తనను గొప్ప ప్రధాని అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇరు దేశాల సంబంధాలపై కూడా సానుకూల పరిణామాలను అభినందించారు. భారత ప్రధాని మోడీతో మంచి స్నేహం ఉందని.. ఆయన గొప్ప ప్రధానమంత్రి అని ట్రంప్ అన్నారు. ఇద్దరం ఎల్లప్పుడూ స్నేహితులమేనని చెప్పుకొచ్చారు. కాకపోతే ఈ ప్రత్యేక సమయంలో మోడీ చేస్తున్నదే తనకు నచ్చడం లేదన్నారు. కానీ ఇరు దేశాల మధ్య ఉన్న బంధం మాత్రం చాలా ప్రత్యేకమైందని వెల్లడించారు. చింతించాల్సిన పని లేదని.. అప్పుడప్పుడు విభేదాలు సహజంగా జరుగుతుంటాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను స్పందిస్తూ మోడీ కీలక పోస్ట్ చేశారు. తమ సంబంధాలపై ట్రంప్ భావాలను అభినందిస్తున్నట్లు తెలిపారు. భారత్-అమెరికా బంధం చాలా సానుకూలమైందన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంటామని మోడీ పేర్కొన్నారు. చైనా కారణంగా భారత్, రష్యాను కోల్పోయామని.. ఆ రెండు దేశాలు చైనా చీకటిలోకి వెళ్లిపోయాయని ఇటీవల చైనాలో మోడీ-పుతిన్-జిన్‌పింగ్ కలిసి ఉన్న ఫొటోను తన సొంత సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్ చేశారు. దీనిపై ఓవల్ కార్యాలయంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. మోడీ మంచి స్నేహితుడని.. రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధించినట్లు బాంబ్ పేల్చారు. దీంతో భారత్‌పై అత్యధికంగా 50 శాతం సుంకం విధించినట్లైంది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## బందీలను విడుదల చేయాలని హమాస్‌ను కోరాం..



**న్యూఢిల్లీ,:** ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలని హమాస్‌తో చర్చలు జరుపుతున్నట్లు ట్రంప్ తెలిపారు. శుక్రవారం ఓవర్ కార్యాలయంలో ట్రంప్ మాట్లాడుతూ.. గాజాలో బందీలుగా ఉన్న వారిని విడుదల చేయాలని హమాస్‌తో చాలా లోతైన చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బందీలను విడుదల చేయాలని హమాస్‌కు విజ్ఞప్తి చేశారు. లేదంటే ఫలితం వేరేగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. బందీలను చెరలో ఉంచుకోవడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. తక్షణమే విడుదల చేయాలని హమాస్‌ను కోరామన్నారు. బందీలను విడుదల చేస్తే హమాస్‌కే మంచి జరుగుతుందని.. ఒకేసారి అందరినీ విడుదల చేయకపోతే మాత్రం పరిస్థితి మాత్రం కఠినంగా ఉంటుందని.. చాలా భయంకరంగా ఉండొచ్చని హెచ్చరించారు. ఇక హమాస్ కూడా కొన్ని విషయాలను అడుగుతుందని తెలిపారు. అక్టోబర్ 7, 2023న హమాస్ హఠాత్తుగా ఇజ్రాయెల్‌పై దాడి చేసి బందీలుగా తీసుకెళ్లిపోయారు. పాలస్తీనియన్ ఉగ్రవాదులు 250 మంది బందీలను గాజాలోకి తీసుకెళ్లారు. అనంతరం ఇజ్రాయెల్.. హమాస్ లక్ష్యంగా గాజాపై దాడులకు తెగబడింది. ఆ నాటి నుంచి యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది. ఇప్పటి వరకు అనేక మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. ఆ మధ్య కాలంలో కొంత మంది బందీలను విడుదల చేశారు. ఇంకొందరు హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే తాత్కాలిక కాల్పుల విరమణ కోసం కొంతమంది బందీలను విడుదల చేస్తామని హమాస్ చెబుతుండగా.. ట్రంప్ పదేపదే బందీలందరినీ ఒకేసారి విడుదల చేయాలని కోరుతున్నారని హమాస్ అంటోంది. ఇజ్రాయెల్ సైన్యం వైదొలిగితేనే బందీలను విడుదల చేస్తామంటూ హమాస్ పేర్కొంటోంది. ఏం జరుగుతుందో చూడాలి.

## ఐరాస సమావేశాలకు ప్రధాని మోడీ దూరం



న్యూఢిల్లీ : భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. ఈ నేపథ్యంలో భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాని మోడీ హాజరు కావడం లేదు. ఆయనకు బదులు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. కాగా, సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బ్రెజిల్, అమెరికా, ఇజ్రాయిల్, చైనా, పాకిస్తాన్ వంటి దేశాల నేతలు సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు ప్రసంగించనున్నారు. ఈ చర్చల్లో పాల్గొనే వక్తల జాబితాను యూఎన్ గత నెల విడుదల చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడనుంది. ఇక సెప్టెంబర్ 23వ తేదీన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ వరుస క్రమంలో సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోడీ ప్రసంగం ఉంటుందని యుఎన్ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగించనున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని అమెరికాకు వెళతారని అంతా భావించారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ సమావేశాలకు మోడీ దూరంగా ఉన్నట్లు తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## జెడియు ప్రభుత్వ హయాంలో నేరాలు, అవినీతి పెరిగాయి




పాట్నా : బీహార్‌లో జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో నేరాలు, అవినీతి విపరీతంగా పెరిగాయని ఆ రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ తీవ్రంగా ఆరోపించారు. నితీష్‌కుమార్ ప్రభుత్వం అధికారంలో రాష్ట్రాభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీహార్‌లో నేరాలు, అవినీతి విపరీతంగా పెరిగిపోయాయి. ఇదీ బీహార్ పరిస్థితి. ఇక విద్య, నీటిపారుదల, ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. రాష్ట్ర తలసరి ఆదాయం, తలసరి పెట్టుబడి విషయానికొస్తే చాలా అత్యల్పంగా ఉంది. రైతుల ఆదాయాల్లో బీహార్ చివరి స్థానంలో ఉంది. ఎలాంటి పరిశ్రమ లేదు. వ్యాపారం లేదు' అని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలనుద్దేశించి నితీష్ కుమార్ ఎన్నేళ్లున్నా.. రాష్ట్రాభివృద్ధి జరగలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# సముద్రాలకు మనుషులే ముప్పు!

- మానవ కార్యకలాపాలతో దుష్ప్రభావాలు
- కాలుష్యం, వాతావరణ మార్పుల వల్ల వేడెక్కుతున్న సాగరాలు
- అంతరించిపోతున్న జీవజాలం.. తగ్గుతున్న ఉపాధి అవకాశాలు
- దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే 2050 నాటికి ఈ నష్టం రెండింతలు
- యూరప్‌లో జరిగిన తాజా అధ్యయనంలో వెల్లడి



భూగోళంపై అన్ని రకాల జీవుల మనుగడకు సముద్రాలు అత్యంత కీలకం. జీవులకు అవసరమైన ప్రాణవాయువును సముద్రాలే అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్నాయి. కోట్లాది మంది జీవనోపాధి కల్పిస్తున్నాయి. అంతేకాకుండా ప్రపంచ 90 శాతం వాణిజ్యం సముద్ర మార్గాల ద్వారానే జరుగుతోంది. అయితే, ఆధునిక కాలంలో మానవ కార్యకలాపాల వల్ల అవి పెనుముప్పును ఎదుర్కొంటున్నాయి. మనుషుల వల్ల నానాటికీ పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు శాపంగా మారుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి సముద్రాలపై మనుషుల దుష్ప్రభావం రెండు రెట్లు పెరుగుతుందని యూరప్‌లో తాజా అధ్యయనంలో వెల్లడయ్యింది. ఈ వివరాలను 'సైన్స్' పత్రికలో ప్రచురించారు. కాలుష్యం, తద్వారా అధిక ఉష్ణోగ్రతల వల్ల సముద్రాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. వాటిలోని జీవజాలం నశించిపోతోంది. మరోవైపు సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. ఆమ్ల ప్రభావంతో సముద్ర జలాలు మరింత ఉప్పుగా మారుతున్నాయి. మొత్తానికి సముద్ర జీవావరణ వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆహ్లాదం పంచే సముద్రాలు ప్రమాదం ముంగిట ఉన్నట్లు అధ్యయనకర్త బెన్ హాల్‌పెర్న్ వెల్లడించారు. భూమిపై మనుషుల కార్యకలాపాల వల్ల సముద్రాలకు ఇప్పటికే చాలా నష్టం జరిగిందని, ఇప్పటికైనా మేల్కొనకపోతే 2050 నాటికి ఈ నష్టం రెండింతలు అవుతుందని తేల్చిచెప్పారు. ఇది నిజంగా ఊహించని పరిణామం అని పేర్కొన్నారు. సముద్రాలపై ప్రతికూల ప్రభావాలు వేగంగా పెరుగుతుండడమే అసలు సమస్య అని వివరించారు.

### కోలుకోలేని దశకు జీవావరణ వ్యవస్థ

సముద్రాలపై వాతావరణ ప్రభావాలే తప్ప మనుషుల ప్రభావం అంతగా ఉండదని ఇన్నాళ్లూ భావించారు. భూమిపై జనవాసాల కంటే సముద్రాల విస్తీర్ణం ఎన్నో రెట్లు ఎక్కువ కాబట్టి ఇలాంటి అంచనాకొచ్చారు. కానీ, మనుషుల ప్రభావం గణనీయంగా ఉంటున్నట్లు తేలింది. ఉష్ణోగ్రతల పెరుగుదలతో సముద్రాలు వేడెక్కుతుండడం ఒక అంశమైతే.. నియంత్రణ లేని చేపల వేట, సముద్ర వాణిజ్యం వంటివి సమస్య తీవ్రతను మరింత పెంచుతున్నట్లు వెల్లడయ్యింది. మానవుల చర్యల వల్ల సముద్రాలు ఒత్తిడికి లోనవుతున్నాయి. ఉష్ణమండల ప్రాంతాలతోపాటు ధ్రువ ప్రాంతాల్లో జీవావరణ వ్యవస్థ ఇప్పటికే కోలుకోలేని దశకు చేరుకుంది.

### పగడపు దిబ్బలు, మడ అడవులు ధ్వంసం

ఆధునిక కాలంలో సముద్ర తీర ప్రాంతాలు సైతం సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. పగడపు దిబ్బలు అంతరించిపోతున్నాయి. మడ అడవులు ధ్వంసమవుతున్నాయి. కాలుష్యం కారణంగా సముద్ర జీవుల వృద్ధికి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. సముద్రాల్లోకి స్వచ్ఛమైన జలం కాకుండా మురికి నీరు చేరుతోంది. స్వచ్ఛమైన జలం, సముద్ర జలం మధ్య సమతూకంలో ప్రతికూల మార్పులు వస్తున్నాయి. ఇవన్నీ సముద్రాలకు నష్టం చేకూర్చడంతోపాటు స్థానికంగా జీవనోపాధి అవకాశాలు తగ్గిపోవడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా ఆహారం, ఉపాధి కోసం సముద్రాలపై ఆధారపడే దేశాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఈ ముప్పు మరింత పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదని నిపుణులు తేల్చిచెబుతున్నారు. ముప్పు తప్పించుకోవాలంటే వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదలను నియంత్రించాలని, సముద్రాల్లో చేపల వేట నియంత్రణ చర్యలను బలోపేతం చేయాలని, సముద్ర వాణిజ్యంలోనూ నియంత్రణ అవసరమని అంటున్నారు. భవిష్యత్తు వైపు దృష్టిసారిస్తే ఇప్పుడు మనమేం చేయాలో తెలుస్తుందని బెన్ హాల్‌పెర్న్ హితవు పలికారు. భవిష్యత్తును నాశనం చేసుకోవాలా? లేక కాపాడుకోవాలా? అనేది మన చేతుల్లోనే ఉందన్నారు.

### ముక్కలైన మంచు కొండ

ప్రపంచంలోనే అతిపెద్ద మంచు కొండగా రికార్డుకెక్కిన ఏ23ఏ ఐస్‌బర్గ్ విచ్ఛిన్నమైపోయింది. తన రికార్డును కోల్పోయింది. ఈ ఐస్‌బర్గ్ ముక్కలుగా విడిపోయింది. మరికొన్ని వారాల్లోనే పూర్తిగా చెదిరిపోయే అవకాశం ఉందని సైంటిస్టులు చెప్పారు. ఏ23ఏ ఐస్‌బర్గ్ అమెరికాలోని రోడ్ ఐలాండ్ స్టేట్ విస్తీర్ణంతో సమానంగా ఉండేది. దీని బరువు లక్ష కోట్ల టన్నుల పైమాటే. అంటార్కిటికాలో 1986లో ఏర్పడింది. దక్షిణ అట్లాంటిక్ సముద్రంలోని సౌత్ జార్జియా దీవి వైపు ప్రయాణిస్తూ ముక్కలైంది. ప్రస్తుతం ఇది హూస్టన్‌స్టేట్ విస్తీర్ణానికి తగ్గిపోయింది. ఇప్పుడు ప్రపంచంలో అతిపెద్ద మంచు కొండగా డీ15ఏ ఐస్‌బర్గ్ రికార్డుకెక్కింది. ఏ23ఏ నుంచి విడిపోయిన మంచు ముక్కలకు ఏ23డీ, ఏ23ఈ, ఏ23ఎఫ్ అనే పేర్లు పెట్టారు. కాలుష్యం, వాతావరణ మార్పుల కారణంగా సముద్రం వేడెక్కడం వల్ల ఏ23ఏ ఐస్‌బర్గ్ విచ్ఛిన్నమైనట్లు సైంటిస్టులు స్పష్టంచేశారు. ఇలా మంచు కొండలు ముక్కలై కరిగిపోతే సముద్ర మట్టాలు పెరిగే ప్రమాదం ఉంటుంది.

# చైనా కండబల ప్రదర్శన



రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? పరేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు. నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె-21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్ఎం-6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామా లన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

# పాలకులే నేరస్తులైతే?



చట్టసభలంటేనే ప్రజాస్వామ్యానికి పునాదులు. ప్రజా క్షేమానికి చట్టాలు రూపొందించే కేంద్రాలు. ఇంతటి బాధ్యత గల సభల్లో సగం మంది నేర చరితులు ఉండటం ఆందోళన కలిగించే అంశం. దేశంలో దాదాపు నలభై ఏడు శాతం మంది మంత్రులు నేరారోపణలు ఎదుర్కొం టున్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రసీ రిఫార్మ్స్ (ఏడీఆర్) తన తాజా నివేదికలో పేర్కొంది. ఇది ప్రజాస్వామిక వాదులందరినీ కలవర పెడుతున్నది. ఎందుకంటే, ఈ పదకొండేండ్ల కాలంలో జరుగుతున్న పరి ణామాల్ని దేశమంతా గమనిస్తూనే ఉన్నది. నేరాలు, ఘోరాలు పెరగడం, హత్యలు, లైంగికదాడులు పెచ్చుమీరడం మనిషి భద్రతను ప్రశ్నా ర్థకం చేస్తున్నది. వీటిని అరికట్టడంలో పాలకాగణం అడుగడుగునా వైఫల్యం చెందుతోంది. ప్రజలేవారి భద్రత కోసం రోడ్లెక్కి నినదిస్తున్న దుస్థితి కనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారూ నేరాల్లో భాగస్వాములుగా ఉన్నారంటే ఇంతకన్నా దౌర్భగ్యం ఏముంటుంది? వారు ప్రజల్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించగలరా? ఏలి కలంతా ఏదో ఒకేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్నారంటే ఈనేర సంస్కృతికి వారే ఆజ్యం పోస్తున్నట్టు కాదా? ఏడిఆర్ నివేదిక అనేక విస్తుపోయే విష యాలను వెల్లడించింది. ఇరవై ఏడు రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్రమంత్రి మండలి నుంచి 643 మంది అఫిడవిట్లను పరిశీలించింది. ఇందులో చాలావరకు హత్యలు, కిడ్నాప్‌లు, మహిళలపై అఘాయిత్యాలవంటి అభియోగాలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, మం త్రులున్నారు. ఇది సిగ్గుచేటు. తెల్లారితే చాలు, మైకు పట్టుకుని మహిళలకు రక్షణగా ఉంటామని, వారి క్షేమమే ధ్యేయమని నీతులు వల్లించే నేతలు దీనికి సమాధానం చెప్పాలి. పాలక పార్టీల నేతల్లో చాలామంది ఏదో ఓ కేసులో నిందితులుగా ఉన్న వారే. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ కూటమిది ఈ నేరాల్లో సింహభాగం. 336 మంత్రుల్లో 136 మందిపై క్రిమినల్ కేసులు నమోదవ్వడం దేశాన్నే నివ్వెర పరుస్తున్నది. దీన్ని బట్టి చూస్తే అవినీతి, బంధుప్రీతి, రాగద్వేషాల కతీతంగా పనిచేస్తామని నమ్మబలికిన నాయకులు అధికారాన్ని చెరబట్ట గానే నేరాల్లో పాలుపంచుకున్నట్టు తెలుస్తోంది.



ఐదేండ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే తీవ్రనేరారో పణలపై ప్రధాని సహా, ముఖ్య మంత్రి, మంత్రి, ప్రజా ప్రతినిధు లెవరైనా 30 రోజులు కస్టడీలో ఉన్నా వారు పదవిని కోల్పోయేలా కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో మూడు బిల్లులను సవరణకు పెట్టింది. ఇది చట్టమైతే నేరం నిర్ధారించబడకున్నా ఎవరైనా అక్కసుతో ఒక్క నెల రోజులు బయటకు రాకుండా ప్రజా ప్రతినిధిని జైల్లో నిర్బంధిస్తే చాలు, పదవి పోవాల్సిందే. బీజేపీయేతర రాష్ట్రాల నేతల్ని కేసుల్లో ఇరికించి ప్రభుత్వాలను పడగొట్టే కుట్రలో భాగంగానే ఈ చట్టాన్ని ప్రవేశ పెడుతున్నట్టు ప్రతిపక్షాలు విమర్శించాయి, ఆందోళన కూడా చేశాయి. ఇందులో వాస్తవం లేకపోలేదు. ఇప్పటివరకు ప్రజాస్వామ్య బద్ధంగా, పార దర్శకంగా ఎన్నికైన రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చిన చరిత్ర బీజేపీది. ఈ 'పదవీచ్యుత' చట్టం దాన్ని మరింత బలోపేతం చేస్తుంది. నేరస్తులుగా నిర్ధారించబడినవారు, అధికారాన్నే అడ్డుగోడగా నిర్మించు కున్నవారు కాషాయ పార్టీలోనే ఎక్కువ! మరి వారందరినీ పదవినుంచి తొలగించాలి. పైగా ఈడి, సిబిఐ పేరుతో ఇతర పార్టీల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న వారందరినీ 'వాషింగ్ మిషన్'లో శుభ్ర పరుస్తున్నారు, వారి కేసులు రద్దుచేస్తున్నారు, అందలమెక్కిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే. ఇంకా బీజేపీలో పద్నాలుగు మంది బిలియనీర్లయిన మంత్రులు ఉన్నారని ఏడీఆర్ చెబుతున్నది. ఈ డబ్బంతా అక్రమ సంపాదనే కదా! ఎంతోమంది నిర్దోషులను దోష లుగా చిత్రీకరిస్తే వచ్చినది. పారదర్శకంగా ఉండాల్సిన పదవి అవినీతిమయం కావడం, నిస్వార్థం స్థానంలో స్వార్థ ప్రయోజనం చేరడంతో వచ్చిన ఫలితమిది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కట్టిన బ్రిడ్జిలన్నీ చాలా వరకు నాణ్యతలేమి కారణంగా కూలి పోయాయి. ఎంతో ప్రాణ నష్టం జరిగింది. దీనికి బాధ్యత కాంట్రాక్టర్లతో పాటు, వాటికి అనుమతినిచ్చిన శాఖలు, వాటి అమలుకు సంతకాలు పెట్టిన మంత్రులది. ప్రజాస్వామ్యం ముసుగులో ప్రజల్లో విద్వేషాలు రెచ్చ గొట్టడం, వారిపై దాడులకు ఉసిగొల్పడం, తద్వారా వారి చా వులకు కారణమవ్వడం కూడా క్షమించరాని నేరం. దేశంలో నేర సామ్రాజ్యం విస్తరించడానికి పాలకులు అను సరించే విధానాలూ కారణమే. వాటిని అరికట్టాలంటే జైళ్లు, శిక్షలు సరిపోవు. చట్టాలు ఎంత పకడ్బందీగా ఉన్నా అందులో చిన్న లొసుగు ద్వారా కూడా బయటపడే అవకాశముంటుంది. అందుకని ప్రజలు నేరచరితుల పట్ల అప్రమత్తంగా ఉంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలం.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



## తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య విస్తృత పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం చర్ల : లోకల్ గైడ్ :భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చర్ల విజయాకాలనీ, ముత్యాలమ్మ గుడి సెంటర్, కొయ్యూరు వినాయక నిమర్జనం శోభాయాత్రలను ప్రారంభించి, మండపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకుని, పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలతో పాటు నిలిచి, వారి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో చర్ల మండలం అభివృద్ధి దిశగా పార్టీ తగిన చర్యలు చేపడతుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో చర్ల మండలం అధ్యక్షులు ఆవుల విజయ్ భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఇర్ప శ్రీను, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవి, బసవయ్య, ఇందల బుచ్చిబాబు, మెడిచర్ల కుమార్, ఆవుల పుల్లారావు, శ్రీను, పెద్దిరాజు డైరెక్ట్, వరప్రసాద్, కాకర్ల కుమార్, సత్తిబాబు, సోడి చలపతి, గుడపాటి రంజిత్, మేడబత్తిని మనోహర్, బుల్లిబాబు, వాసు, తిరుపతి రావు ఏడెల్లి, పూజారి రమణయ్య, మునిగేల వెంకన్న, గుమ్మలా సాగర్, శివ, భాస్కర్, రాజా తదితర నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. చర్ల ప్రజలు ఘనంగా స్వాగతం పలికి, చైర్మన్ ని సత్కరించారు.

## నెమ్మికల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కేంద్రంలో నేడు ద్వారా వర్చువల్ ఎన్కాస్ అసెస్మెంట్ నిర్వహించబడింది



లోకల్ గైడ్ సెప్టెంబర్ 6 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్ సూర్యాపేట జిల్లా....ఆత్మకూర్ ఎస్ మండలం....నెమ్మికల్, తేదీ: 6 సెప్టెంబర్ 2025:నేడు నెమ్మికల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కేంద్రంలో నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ (%చీనూ=జ%) ద్వారా వర్చువల్ నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ అసెస్మెంట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ నాణ్యత మూల్యాంకనం గ్రామీణ ఆరోగ్య సేవల ప్రమాణాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందన్‌లాల్ పవార్,సహకారంతోమరియుమార్గదర్శకతలో నిర్వహించబడింది. ఆయనే అవసరమైన నిధులను విడుదల చేయగా, వాటితో కంచె నిర్మాణం మరియు బయోమెడికల్ వాడికైన వ్యర్థాల నిర్వహణ చేపట్టబడింది.ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (%ణవీనూ%) డాక్టర్ చంద్రశేఖర్,ఆధ్వర్యంలో, జిల్లా నాణ్యత నిర్వహణ అధికారి డాక్టర్ భార్గవ్, మరియు ఉమా మహేశ్వరి , జిల్లా ప్రోగ్రాం అధికారి సమన్వయంతో నిర్వహించబడింది. స్థానిక స్థాయిలో డాక్టర్ మౌనికా గారు, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతమైందిఇది జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అన్ని %చీూూూ% ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయడానికి తీసుకున్న సంకల్పానికి మరో పెద్ద అడుగు అని పరిగణించవచ్చు

## వెళ్లి రావయ్యా గణపయ్య, కోట్లాది భక్తుల పూజలు ఘనంగా జరిగాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వెళ్లి రావయ్యా గణపయ్య కోట్లాది విగ్రహాలు కోట్లాది భక్తుల పూజలు కోట్లాది మేళతాళాలతో ఈ సంవత్సరం వినాయక నవరాత్రులు మన సనాతన ధర్మానికి ప్రతిరూపంగా ఘనంగా జరిగాయి 70 వ సంవత్సరం మన వేయి స్తంభాల దేవాలయంలో గణపతి వారికి ఈరోజు త్రిశూల స్థానంతో నవరాత్రి ఉత్సవాలు ముగించడం జరిగింది ప్రకృతితో వచ్చినటువంటి గణపతిని మళ్లీ ప్రకృతితోనే కలిపేయాలి మట్టితో పూజిస్తే మంచి మనసుని ఇస్తాడు ఆకులతో పూజిస్తే ఆయుష్ నేస్తాడు ఆకాశమంత పందిరి వేస్తే ఆనందిస్తాడు కర్పూరంతో జ్యోతిలా కాంతుల్లో పూజిస్తే మంచి దృష్టిని ఇస్తాడు దైవాన్నివేస్మరించకండి వికృతంగా నిమర్జనం చేయకండి ఏ సంవత్సరం అయినా నీకు పూజ చేస్తే మొదటి సంవత్సరంలోనే అనిపించడం గణపతి స్వామికే చెందింది అన్నారు

## ఘనంగా కాళోజి కళాక్షేత్రంలో షైన్ విద్యాసంస్థల గురుపూజోత్సవ వేడుకలు.

### షైన్ విద్యాసంస్థల అధినేత కుమార్ యాదవ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ, విద్యార్థులు ఉపాధ్యాయుల నుఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని శనివారం కాళోజీ కళాక్షేత్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2012లో 40 మంది విద్యార్థుల చే స్థాపించినటువంటి షైన్ విద్యాసంస్థలు దినదినం ఎదుగుతూ ప్రస్తుతం కాజీపేట, హనుమకొండ, వరంగల్ ప్రాంతాలలో సుమారు 6000 మంది విద్యార్థులతో స్కూల్, మరియు కాలేజీ విద్యాసంస్థలను నెలకొల్పామన్నారు. దీనికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, మరియు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ 2021లో జే ఈ ఈ ఆల్ ఇండియా మొదటి స్థానం సాధించామని, ప్రతి సంవత్సరం సుమారుగా 12 నుంచి 13 ఎంబిబిఎస్,ఐఐటి, ఎన్ఐటి వంటి సంస్థలలో తమ కళాశాల నుంచి సీట్లు సాధించడం గర్వకారణం అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం గాను కరీంనగర్,ఖమ్మం వంటి పట్టణాల్లో కూడా తమ విద్యాసంస్థలు విస్తరింప చేసే ఆలోచనలో ఉన్నట్టు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం కళాశాలలో, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను, అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ చిలకామారి సంజీవ, తెలంగాణ ఉద్యమకారుడు విట్టల్,ఆర్ట్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మంద శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ పులి శ్రీనివాస్ గౌడ్, పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా నికేతన్ లో విద్యార్థులే ఉపాధ్యాయులు



చర్ల : లోకల్ గైడ్ :ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి విద్యా నికేతన్ తేగడ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ కనుల పండగ లాగా మారిన తరగతి గదులుగా నిలిచాయి. విద్యార్థులు చూడముచ్చటగా ఉపాధ్యాయుల వలే తయారయి వారే స్వయంగా టీఎల్ఎం లుగా తయారు చేసుకుని, తరగతి గదిలో మిగిలిన విద్యార్థులకు ఎంతో చక్కగా విద్యార్థులకు బోధించారు. శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో ఏ కార్యక్రమం జరిగిన విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా రూపొందించడం జరుగుతుంది. అందులో భాగంగానే శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన ప్రతి విద్యార్థి కొన్ని అంశాలు ఎంచుకొని వాటికి సంబంధించిన టిఎల్ఎం ను రూపొందించి ప్రాక్టికల్ వేలో క్లాస్లో టీచ్ చేయించారు. టిఎల్ఎం లను ఉపయోగించి చెప్పడం వల్ల బోధించిన విద్యార్థికి తరగతి గదిలో కూర్చున్న విద్యార్థికి కూడా అంశం ఎంతో చక్కగా అర్థమైందన్నారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు కూడా ఎంతో సంతృప్తి చెంది, వారి బోధించే సామర్థ్యా న్ని పెంపొందించుకున్నారు. ఇది విద్యార్థులకు మంచి అనుభవమని దీని ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం ఎంతగానో వృద్ధి చెందుతుందని, ఇది మాకెంతో ఆనందమని ప్రధాన ఉపాధ్యాయులు లిఖిత అన్నారు. ఈ టిఎల్ఎంలో తయారు చేయడానికి తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఎంతగానో సహకరించారని, ఇటువంటి ప్రోత్సాహాన్ని ఇస్తే ప్రతి విద్యార్థి కూడా ఎంతో గొప్పగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం



జాతీయ స్వాతంత్ర్య పోరాట కాలంలోనూ, ఆ తరువాత ఎమర్జెన్సీలోనూ, ఆ మాటకొస్తే దేశానికి ముప్పు వచ్చిన ప్రతి సందర్భంలోనూ కీలకమైన ప్రజా ఉద్యమాలకు వేదికైన ప్రాంతం బీహార్! దేశానికి కష్టకాలంలో ఐక్యంగా అండగా నిలబడటంతో పాటు పలు మార్లు దేశానికి అవసరమైన రాజకీయ చైతన్యాన్ని బీహార్ ప్రజలు ప్రదర్శించారు. ఆ బీహార్‌లోనే ప్రస్తుతం ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం సాగుతోంది. ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'కు ప్రజల నుండి లభించిన విశేషమైన మద్దతే దీనికి నిదర్శనం. 25 జిల్లాల్లో 1300 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో ఇండియా బ్లాక్ పార్టీలు, బీహార్‌లో ఉన్న అనేక ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడంతో పాటు, అన్ని విధాలా సహకరించాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రజలు ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ముగింపు సభలో రెండు లక్షలకుపైగా ప్రజలు పాల్గొన్నారని అంచనా! అనేక చారిత్రాత్మక సంఘటనలకు వేదికైన గాంధీ మైదాన్‌లో ఈ సభ జరిగింది. సభకు హాజరైన వారు తమ ఓటు హక్కును హరిస్తున్న మోడీ ప్రభుత్వంపై ఆగ్రహంతో చేసిన నినాదాలు బీహార్ అంతా మారుమోగాయి. 'ఓటు హక్కు మా స్వంతం. దాన్ని దోచుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం' అన్న గట్టి హెచ్చరికను ఈ సభ ద్వారా సాధారణ ప్రజానీకం కేంద్ర ప్రభుత్వానికి చేసింది. ఇప్పటి వరకు బిజెపి-జెడియు ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతను చూసీ చూడనట్టు ఊరుకున్న కొన్ని మీడియా సంస్థలు కూడా 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు తర్వాత తమ వైఖరిని మార్చుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా ముగింపు సభ తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణులు ఇదే మాదిరి కొనసాగితే వాటి పునాదులు కదులుతాయన్న సంకేతాలు మీడియా విశ్లేషణల్లో వెలువడుతుండటం గమనార్హం. నిజానికి, బీహార్‌లో అధికార భాగస్వామిగా కొనసాగడానికి బిజెపి ఎన్నో టక్కుటమార విద్యలను ప్రదర్శించింది. అనైతిక మార్గాలను అనుసరించింది. తీవ్ర హిందుత్వ విధానాలతో ప్రజలను నిట్టనిలువునా చీల్చడానికి ప్రయత్నించింది. పహల్గాం ఉగ్రదాడిని కూడా ఎన్నికల రాజకీయాలకు ప్రధాని మోడీ వాడుకున్న తీరు ప్రస్తుతం బీహార్‌లో చర్చనీయాంశమైంది. ఇంత చేసినా అధికారంలో ఎక్కువ కాలం కొనసాగలేమన్న భావనతోనే ఓట్ల కుంభకోణానికి బిజెపి తెర తీసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుని, మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళలు వీరందరికీ ఓటు హక్కు నిరాకరించడం. అధికార కూటమి అనుచరులు ఇష్టానుసారంగా ఓటు వేసేలా అనుమతిస్తూ తీసుకున్న పలు చర్యలు ఒక దాని తరువాత ఒకటిగా వెలుగులోకి వస్తున్నాయి. వెలుగులోకి వస్తున్న అంశాలకు తగిన విధంగా స్పందించి, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి నేతల భాషలోనే ప్రతిపక్షాలపై దాడి చేయడం చర్చనీయమవుతోంది. బీహార్ నమూనాలోనే ఇతర రాష్ట్రాలలో కూడా ఓటర్ల జాబితా సవరణకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టడంతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్న అభిప్రాయం రోజురోజుకు బలపడుతోంది. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా కదలాలన్న ప్రతిపక్ష విజ్ఞప్తికి ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోంది. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభ జరిగిన తీరే దీనికి నిదర్శనం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, బీహార్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్‌ల ఆధ్వర్యంలో సాగిన యాత్రకు వామపక్షాలు గట్టి మద్దతు ప్రకటించాయి. ఆ పార్టీల రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో భాగస్వాములయ్యారు. ముగింపు సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబి హాజరయ్యారు. స్వతంత్ర భారత దేశంలో ఎన్నికల సంఘం యొక్క విశ్వసనీయత ఇంతగా గతంలో ఎప్పుడూ ప్రశ్నార్థకం కాలేదు. బిజెపి ఆదేశాలను అమలు చేసే ఆయుధంగా ఎన్నికల సంఘం మారిపోవడాన్ని దేశ ప్రజానీకం ఎన్నటికీ అంగీకరించరు. ఓటు దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరగబోయే ఆందోళనలకు బీహార్‌లో జరిగిన యాత్ర కేవలం ఆరంభం మాత్రమే!

## 'చట్టబద్ధ' అవినీతికి విచారణ ఉండదా?



అవినీతి అష్టాదశ రూపాలుగా విస్తరిస్తోంది. అందులో చట్ట బద్ధ అవినీతి కూడా ఓ ప్రధాన రూపంగా మారిపోయింది. ఇప్పుడు పాలకులకు అదే కామధేనువు, కల్పవృక్షం కూడానూ? ఓట్లను సరకుగా మార్చి, ఓట్లను కొనుగోలు రూపంలోకి మార్చిన రాజకీయాలు బయటకు ఎన్ని చిలుక పలుకులు పలికినా! లోపల అందివచ్చిన రూపంలో దండుకోవడమే లక్ష్యంగా భారీ ప్రాజెక్టులు, పథకాలు రూపకల్పన చేసుకుంటున్నారు. అప్పులు, పరోక్ష పన్నుల రూపంలో ప్రజలకు నొప్పి తెలియకుండా సొమ్ములు పోగేసుకుంటున్న ఆధునిక ప్రభుత్వాలు ప్రజలకు పేదరికం పేరుతో, నగదు బదిలీ పేరుతో కొన్ని పథకాలను ఎరవేసి, ఓట్లు కొనుగోలు పరోక్ష రూపాలుగా మార్చుకున్నారు. ఉచితానుచితాల పేరుతో సామాజిక అభివృద్ధికి మంగళం పాడుతున్నారు. ఎన్నో త్యాగాలతో కూడబెట్టిన ప్రభుత్వ రంగ ఆస్తులను, సంస్థలను నష్టాలపేరుతో తమ సన్నిహిత ఆశ్రిత పెట్టుబడిదారులకు చవక ధరలకు అమ్మకం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటుపరం చేస్తున్నారు. పరస్పర ప్రయోజనం పేరుతో పెట్టుబడిదారులు, పాలక రాజకీయ పార్టీల మధ్య అనుబంధం రోజురోజుకూ బలోపేతం అవుతున్నది. తాజాగా చట్ట బద్ధ అవినీతికి సైతం మార్గాలు అన్వేషణ జరుగుతోంది. అందులో ఒకానొక రూపమే ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం. చట్టబద్ధ అవినీతి సాక్ష్యాధారాలతో సహా బయటపడినా కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఇడి, సిబిఐ, ఐటి లాంటి సంస్థలు మౌనరూపం దాల్చడం వెనుక ఆంతర్యం ఏమిటి! చట్టబద్ధమైన అవినీతి నిగ్గుతేల్చవలసిన అవసరం లేదా? ఈ ఎలక్టోరల్ బాండ్లు వ్యవహారం కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2017లో రూపుదిద్దుకున్నది. ఎన్నికల ఖర్చు నిధులు సమకూర్చుకోవడంలో పారదర్శకత పేరుతో ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం, సెక్షన్ 29(ఎ) ప్రకారం 7 జాతీయ పార్టీలు, 24 గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వెయ్యి నుండి కోటి రూపాయల వరకు ఎలెక్టోరల్ బాండ్లు రూపంలో చట్టబద్ధంగా నిధుల సమీకరణకు అవకాశం కల్పించారు. 2018లో చట్టమైన ఈ ఎలెక్టోరల్ బాండ్లు వ్యవహారం 2019 సాధారణ ఎన్నికల నుండి 2024 సాధారణ ఎన్నికల వరకు యథేచ్ఛగా చట్టబద్ధమైన రూపంలో రాజకీయ పక్షాలు నిధులు సమకూర్చుకున్నాయి. అయితే సమాచార హక్కు చట్టం సెక్షన్ 19 (1) (ఎ) ప్రకారం సుప్రీం కోర్టు ఈ చట్టబద్ధ అవినీతి రూపంఎలెక్టోరల్ బాండ్లు బ్యాన్ చేసే వరకు 18,299 ఎలక్టోరల్ బాండ్లు రూపంలో 9,857 కోట్ల రూపాయలు ఆయా రాజకీయ పక్షాల అకౌంట్స్‌లో జమ అయ్యాయి. మెజారిటీ భాగం 6,060 కోట్ల రూపాయలు అంటే 47.5 శాతంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ 1609 కోట్లు, కాంగ్రెస్ 1421 కోట్లు, ఇంకా తెలంగాణలోని బిఆర్ఎస్, జెఎంఎం, ఎన్‌సిపి, ఆప్ లాంటి పార్టీలు తర్వాత స్థానంలో నిలిచాయి. ఒక్క సిపిఎం పార్టీ మాత్రమే ఈ చట్టబద్ధ అవినీతి రూపం అయిన ఎలెక్టోరల్ బాండ్లు రూపంలో తీసుకోవడానికి ఇష్టపడలేదు. ఇక సుప్రీం కోర్టు ఈ చట్టబద్ధ పాపంలో భాగం అయిన దాతలు పేర్లు రహస్యంగా ఉంచడాన్ని తప్పుపట్టే వరకు ఈ వ్యవహారంలో జరిగి నీకిది, నాకిది అన్న చట్టబద్ధ అవినీతి వ్యవహారం బయటపడలేదు? ఎలెక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన వారిలో సింహ భాగం ఆశ్రిత పెట్టుబడిదారులు, పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించిన బడా కాంట్రాక్టర్లు, సంస్థలు, టోల్ ప్లాజాల కాంట్రాక్టర్లు, మందుల తయారీ సంస్థలు, ఆయా రంగాల్లో వ్యాపారులు ప్రధానంగా ఉండడంతో ఈ ఎలక్టోరల్ బాండ్లు చట్టబద్ధ అవినీతిలో మరో కోణం బయటపడింది. 2024 ఎన్నికల ముందు సుప్రీం కోర్టు తీర్పుతో కన్నంలో దొరికిన దొంగల్లా ఆయా పాలక రాజకీయ పక్షాల నీతి, రీతి ఏమిటో ప్రజలకు బహిర్గతం అయింది. ఇకపోతే ఈ వ్యవహారంలో మరిన్ని చీకటి కోణాలు ఇటీవల దైనిక్ భాస్కర్ అనే వెబ్‌సైట్ బయటపెట్టింది. తమ నల్లధనాన్ని తెలధనం చేసుకోవడంతో పాటు ఆదాయ పన్ను రాయితి 80సిసి, 80సిసిబి ప్రకారం పొందారు. తద్వారా కూడా లబ్ధి పొందారు. ఇది ఆయా సంస్థలకు దక్కిన మరో ఆయాచిత లబ్ధి! ఇంతకీ ఈ రాజకీయ పక్షాలు ఏ పక్షం బినామీలో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది? ఈ రాజకీయ పక్షాలకు అందిన 4300 కోట్ల రూపాయల ఎలెక్టోరల్ బాండ్లు గురించి, ఇంత పెద్ద చట్టబద్ధ అవినీతి గురించి ఎందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు పట్టించుకోవడం లేదు? ఇన్ని వేల కోట్లు రూపాయలు అతీగతీ కొనుక్కోవడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం దాల్చుతుంది? ఎలెక్టోరల్ బాండ్లు రూపంలో జరిగిన ఈ చట్టబద్ధ అవినీతి కుంభకోణం గురించి సమగ్ర దర్యాప్తు జరిపించవలసిన తక్షణ అవసరం ఉంది. నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఆధారాలు లేని కేసులలో దూకుడు చూపుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈ విషయంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నాయి? అన్ని లెక్కలు సరితూచవలసిన, సరిచేయాలసిన సమయం దగ్గర పడుతుంది.

## ఇండోనేసియాలో అలజడి



ఇండోనేసియాలో ఇటీవలి రోజుల్లో పెల్లుబికిన నిరసనలు దేశ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలోని తీవ్ర సమస్యలను బయటపెడుతున్నాయి. 2025 ఆగస్టు 25న జకార్తాలో మొదలైన ఈ అలజడి ఇప్పుడు సురబయా, బండుంగ్, మకాసర్ వంటి ప్రధాన నగరాలకు కూడా వ్యాపించింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంటు సభ్యులకు హౌసింగ్ అలవెన్స్ ఇవ్వాలన్న ప్రతిపాదనపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రతిపాదన ప్రకారం, 580 మంది ఎంపిలకు నెలకు 50 మిలియన్ రూపియాల (సుమారు 3,000 డాలర్లు) హౌసింగ్ అలవెన్స్ ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. ఇది జకార్తాలోని మినిమం వేజ్ కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువ. దేశంలో 7.28 మిలియన్ల మంది నిరుద్యోగులు ఉండగా, 280,000 మంది పిహెచ్‌కెలు జరిగిన దేశంలో ఇలాంటి ఖరీదైన ప్రతిపాదనలు ప్రజలలో అసంతృప్తిని పెంచాయి. వరల్డ్ బ్యాంక్ డేటా ప్రకారం, 171 మిలియన్ల మంది ఇండోనేసియన్లు మిడిల్- క్లాస్ కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. ఇది జింబాబ్వే తర్వాత రెండో అతిపెద్ద సంఖ్య. ఇలాంటి సమయంలో రాజకీయ నాయకులు తమకు మరిన్ని సదుపాయాలు కల్పించుకోవడం ప్రజలకు అన్యాయంగా కనిపిస్తోంది. ఈ అలవెన్స్ ప్రతిపాదనను 'అత్యాశ' గా వర్ణిస్తూ, ప్రజలు దానిని ఆర్థిక అసమానతలకు చిహ్నంగా చూస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నప్పుడు, బడ్జెట్ కట్స్, ట్యాక్స్ హైక్‌లు (ముఖ్యంగా ప్రాపర్టీ ట్యాక్స్ 250 శాతం పెరుగుదల) వంటివి ప్రజలపై భారం మోపుతున్నాయి. మరోవైపు, ఎంపిలు తమకు సదుపాయాలు పెంచుకోవడం డబుల్ స్టాండర్డ్‌గా కనిపిస్తోంది. ఈ విమర్శలు ప్రభుత్వాన్ని అసమర్థ ప్రభుత్వంగా చూపిస్తున్నాయి. ఎందుకంటే దేశ ఆర్థిక స్థితి 'తీవ్రమైనది' అని ఆర్థిక మంత్రి శ్రీముల్యాని ఇంద్రావతి స్వయంగా అంగీకరించారు. ఇలాంటి సమయంలో రాజకీయ శిష్ట వర్గానికి (ఎలైట్‌లకు) అదనపు భత్యాలు ఇవ్వడం ప్రజలలో అసంతృప్తిని మరింత పెంచింది. నిరసనలు మొదట విద్యార్థులు, కార్మికుల నుంచి మొదలైనా, తర్వాత దేశం అంతటా విస్తరించాయి. ఆగస్టు 28న జకార్తాలో జరిగిన నిరసనలో 21 ఏళ్ల ఫుడ్ డెలివరీ డ్రైవర్ అఫాన్ కుర్నియావాన్ పోలీసు వాహనం ద్వారా మరణించడం ఈ అలజడిని మరింత తీవ్రతరం చేసింది. ఈ సంఘటన వీడియో వైరల్ కావడంతో ప్రజలు పోలీసు బ్రూటాలిటీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మాత్రమే కాదు, నిరసనలు హింసాత్మకంగా మారాయి. ప్రజలు పార్లమెంటు భవనాలను తగలబెట్టారు. టోల్ రోడ్లు, బస్‌స్టేషన్లు ధ్వంసమయ్యాయి. మొత్తం ఈ హింసాకాండలో ఏడుగురు మరణించారు. అనేకమంది గాయపడ్డారు. ఈ హింసలో ఆర్థిక మంత్రి శ్రీ ముల్యాని ఇంటిని పూర్తిగా దోచేశారు. ఆ సమయంలో ఆమె ఇంట్లో లేకపోయినా, నిరసనకారులు ఆమె ఇంటిని ధ్వంసం చేశారు. ఇది ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ప్రజల ఆగ్రహానికి చిహ్నం. శ్రీ ముల్యాని తర్వాత మాట్లాడుతూ 'మా విధానాలను మెరుగుపరుస్తాం' అని వాగ్దానం చేసినా, ఇది ప్రజలను శాంతింప జేయలేదు. ఈ లూటింగ్ ఎందుకు జరిగింది? ఇది కేవలం ఆగ్రహం మాత్రమే కాదు, దేశంలోని ఆర్థిక అసమానతలు, అవినీతి, మధ్యతరగతి వర్గం తగ్గిపోవడం వంటి సమస్యలకు ప్రతీక. ప్రభుత్వం బడ్జెట్ కట్స్ చేస్తున్నప్పుడు, ట్యాక్స్‌లు పెంచుతున్నప్పుడు, మంత్రులు, ఎంపిలు తమకు మరిన్ని సదుపాయాలు కల్పించుకోవడం ప్రజలకు అన్యాయంగా అనిపిస్తోంది. మరోవైపు, ఇండోనేసియాలో ఇటీవలి సంవత్సరాల్లో హిలిరిసేషన్ పాలసీలు (నికెల్, కోల్ మైనింగ్) పర్యావరణ ధ్వంసానికి కారణమవుతున్నాయి. పాపువా, కలిమంటాన్‌లలో డిఫారెస్టేషన్ పెరిగింది. ఇది స్థానికుల జీవనోపాధిని బాగా దెబ్బ తీస్తోంది. ఇలాంటి సమస్యలు నిరసనలను మరింత బలోపేతం చేశాయి. ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటో ఈ నిరసనలకు స్పందిస్తూ, ఎంపిల పెర్క్‌ను కట్ చేస్తామని ప్రకటించాడు. ఆగస్టు 31న మాట్లాడుతూ, పార్లమెంటు సభ్యుల అలవెన్స్‌లను రద్దు చేస్తాం. విదేశీ ట్రిప్‌లను సస్పెండ్ చేస్తాం అని చెప్పాడు. ఇది ఒక రేర్ కన్‌సెషన్, ఎందుకంటే ప్రబోవో ప్రభుత్వం సాధారణంగా నిరసనలను అణచేస్తుంది. అంతేకాకుండా చైనా ట్రిప్‌ను క్యాన్సిల్ చేసి, దేశీయ సమస్యలపై దృష్టి పెట్టాడు. కానీ ఈ చర్యలు తీసుకోవటానికి చాలా ఆలస్యమైంది. దానితో ప్రజల్లో ప్రభుత్వంపై ఆగ్రహం పెరిగింది. దానితో ప్రజలు మరిన్ని డిమాండ్‌లు చేస్తున్నారు. అందులో ప్రధాన డిమాండ్లు. 1) ప్రబోవో- గిబ్రాన్‌ను పదవి నుంచి తొలగించాలి. 2) పార్లమెంటును డిసాల్వ్ చేయాలి. 3) దేశంలో అవినీతిని అంతం చేయాలి. 4) మినిమమ్ వేజ్‌ను పెంచాలి. 5) ఔట్‌సోర్సింగ్‌ను రద్దు చేయాలి. ప్రబోవో ప్రభుత్వం ఇండోనేషియా గెలాప్ (డార్క్ ఇండోనేషియా) మూవ్‌మెంట్ నుంచి వచ్చిన ఈ నిరసనలను తక్కువగా అంచనా వేసింది. విమర్శకులు చెబుతున్నట్లు, ప్రబోవో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పర్యావరణ ధ్వంసం, అంతేకాకుండా, మిలిటరీ పాలసీలు (టిఎన్ఐ ఆక్టివ్ ఆఫీసర్లు సివిల్ పోస్టుల్లో) ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రబోవో ఈ సమస్యలను పరిష్కరించకపోతే, నిరసనలు మరింత విస్తరించవచ్చు. ఈ నిరసనలు ఇండోనేసియా సమాజంలోని లోతైన ఫ్రస్ట్రేషన్‌ను ప్రతిబింబిస్తున్నాయి. అవినీతి, అసమానతలు, పోలీసు బ్రూటాలిటీ వంటివి దేశాన్ని 'డార్క్ ఇండోనేసియా' గా మార్చుతున్నాయి. ప్రభుత్వం ఈ ఆందోళనలను సీరియస్‌గా తీసుకోకపోతే, దేశస్థిరత్వం ప్రమాదంలో పడవచ్చు. ప్రజలు ఇప్పుడు న్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్నారు. ప్రభుత్వం వారి డిమాండ్‌లను ఆలకించాలి. లేకపోతే, ఈ అలజడి మరిన్ని సంక్షోభాలకు దారితీస్తుంది.

## గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న పోచారం:




కామారెడ్డి (బాన్సువాడ),లోకల్ గైడ్ : బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం గణేష్ మండలి , స్వర్ణకార గణేష్ మండలి వారి గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . బాన్సువాడ ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు . అనంతరం గణేష్ శోభాయాత్రలో భక్తులతో కలసి కోలాటంలో పాల్గొన్నారు .ఈ గణేష్ శోభాయాత్రలో బాన్సువాడ పట్టణ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



లోకల్ గైడ్ షాద్ నగర్ :- షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, శ్రీనివాస్,

## శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో రూ. 99000 వేలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్న ప్రవీణ్ రెడ్డి



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): వినాయక చవితి ఉత్సవాల్లో గణనాధుని చేతిలోని నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు ( మహా ప్రసాదాన్ని ) సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని, అందుకోసమే ఈ వినాయకుడి



లడ్డును పోటీపడి వేలంపాటలో దక్కించుకున్నానని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను ప్రవీణ్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ పోటీలో పలువురు భక్తులు పాల్గొనగా రూ 99000 వేలకు ప్రవీణ్ రెడ్డి కైవసం చేసుకున్నాడు. రెండవ లడ్డును ఏ అర్జున్ రెడ్డి రూ. 43000 వేలకు వేలంపాటలో దక్కించుకున్నాడు. ఈ వినాయకుడి లడ్డున తీసుకోవడం వల్ల భోగభాగ్యాలు దక్కుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు ఎంతైనా వెచ్చించి వేలంలో లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడుతుంటారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీ కులాల ఐక్యవేదిక సమావేశం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 07, ఆదివారం ఉదయం 10 గంటలకు శాంటమారియా స్కూల్ పక్కన, రత్నాదీప్ సూపర్ మార్కెట్ 5వ అంతస్తులోని నిరుషా బ్యాంకెట్ హాల్ లో సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హాజరుకానున్నారు.బీసీ రాజ్యం సాధన, బీసీ సంఘాల ఐక్యతపై చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

## నష్టం వివరాలు ఈ నెల 12 లోగ అందించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదేశం



కామారెడ్డి ,లోకల్ గైడ్ : ఇటీవల జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జరిగిన నష్టానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, అగ్రికల్చర్, హౌసింగ్, పంచాయతీ, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు . ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారాలను చూపాలని ఆదేశించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవిస్తే నష్టం తీవ్రత తగ్గించేలా ప్రణాళిక బద్దంగా పనులు చేపట్టాలని ఆదేశించారన్నారు. శాశ్వత పరిష్కారం కోసం లోతట్టు ప్రాంతాలు, ఈమధ్య అధిక వర్షాలతో దెబ్బతిన్న పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీలో, ఆవాసాలలో వరద తీవ్రత రావడానికి కారణం గుర్తించి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. సీఎం ఆదేశించిన విధంగా జిల్లాలో వరదలతో దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించేందుకు వెంటనే చేయవలసిన పనులకు మరియు శాశ్వత పనులకు మరొకసారి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. డివిజన్ స్థాయిలలో సబ్ కలెక్టర్/ ఆర్డీఓ ల నేతృత్వంలో కమిటీని పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, మండల స్థాయి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిటీ వేస్తున్నామని ఆ కమిటీ అయా డివిజన్లలో పర్యటించి అధిక వర్షాల వలన దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రహదారులు, పంట చేనులు, గృహాలు, వరద బాధిత గ్రామాలు, కాలనీలను సందర్శించి అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ముంపుకు గురవ్వడానికి మరియు ఆయా వనరులు దెబ్బతినడానికి గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో అధిక వర్షాలు వచ్చిన తీవ్ర నష్టం సంభవించకుండా శాస్త్రీయంగా సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అదనంగా కల్వర్టులు, చెక్ డ్యామ్ లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కామారెడ్డి పట్టణం మరియు రాజంపేట మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువ ఉందని , అదేవిధంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా స్టడీ చేయాలని అన్నారు. ఆక్రమణలను స్వాధీనం చేసుకోవడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయి ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి , ఏసీ ఎల్బి, సీఈ ఇరిగేషన్ మరియు డివిజన్ స్థాయిలో లాగానే జిల్లా స్థాయిలో కూడా సంబంధిత అధికారులు కమిటీలు ఉంటారని ఏసి రెవెన్యూ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. బాధితులకు వివిధ ఎన్జీవోలు అందించే రిలీఫ్ మెటీరియల్ ఎక్కువ నష్టం వాటిని ప్రాంతాల్లో సరిగా అందేలా చూడాలని అన్నారు. ఇసుక మేటల వలన దెబ్బతిన్న పంటల వివరాలను డిఆర్డిఓ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు సేకరించి గ్రామ సభలో చర్చించి అందించాలని, జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న దాదాపు 1600 ఇండ్లను పరిశీలించి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కోసం ప్రపోజల్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా

### అన్ని ఏర్పాట్లు పూర్తి.



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. శోభాయాత్ర మార్గమంతా



శానిటేషన్ పనులు నిర్వహించి, గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేశారు. ప్రధాన కూడళ్లలో మొబైల్ టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించగా, మహిళలు, పిల్లలు, వృద్ధులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. బారికేడ్లు, మెరుగైన లైటింగ్, జనరేటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. బంగల్ పేట్ చెరువు (వినాయక సాగర్) వద్ద ప్రత్యేక నిమజ్జన ఘాట్ సిద్ధం చేయబడింది. 5వ రోజు నుంచే క్రేన్లను వినియోగంలోకి తెచ్చి, 7వ రోజు, 9వ రోజు, 11వ రోజు జరిగే నిమజ్జన కార్యక్రమాలకు సక్రమంగా వినియోగిస్తున్నారు. పెద్ద విగ్రహాల నిమజ్జనం సాఫీగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ బృందాలను మోహరించారు. మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు పనులు క్రమం తప్పకుండా కొనసాగించబడుతున్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అనౌన్స్‌మెంట్‌లు చేస్తూ, ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచారు. అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేశాం అని తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా వాసవి క్లబ్ ఫౌండర్ కే.సి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి వారోత్సవాల లో భాగంగా సెప్టెంబర్ 1వతేది నుండి ఆదివారం వరకు ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలోజర్నలిస్ట్ డే నిర్వహించడం జరిగింది వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య జర్నలిస్టులను సన్మానించారు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్ 108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ క్లబ్ అధ్యక్షులు అర్థం సాయి కృష్ణ వనితా క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత పూర్వపు అధ్యక్షులు కొట్ర బాలాజీ ప్రసంగిస్తూ వాసవి క్లబ్ ఆర్య వైశ్య దాతృత్వం తో సమాజం లో ఉన్న కులాల కు అతీతంగా అందరికి సహాయం చేయడానికి ఏర్పాటు చేసిన క్లబ్ వాసవి క్లబ్ అని అన్నారు నిరంతరం అనేక సమస్యలను ఎదుర్కొని జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వినిపిస్తూ వాటి పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అనేక సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా ప్రజలకు వివరిస్తున్న ఆర్యవైశ్య జర్నలిస్టులను అభినందించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి దయానంద్ వాసవి క్లబ్ వనితా క్లబ్ సభ్యులతోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు

## నిర్మల్ లో ఘనంగా ప్రారంభమైన గణేష్ శోభాయాత్ర



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ పట్టణంలోని బుధవారపేట్ గణేశ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సురేందర్ రావు పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ). రామన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సురేందర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసినారు . కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బొడ్డు సురేందర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాజకీయాలలో రాణించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జమీరుద్దీన్ ,నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, అప్పం లక్ష్మీ నర్సు , ఆముద లక్ష్మణ్, గోదాస్ శ్రీమన్నారాయణ, రాఘవులు ,అనంత కుమార్, మీర్జా అస్లాం బిగ్ ,గొలుసుల ప్రసాద్, చల్ల సత్య ప్రకాష్, ఆవుల క్రాంతి కుమార్ , నాయకుల బేగ్ ,సుర్వి బాలరాజ్, సల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్ డివిజన్‌లో గణేశ మండపాల సందర్శించిన

### -పిఎసి..చైర్మన్ అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేశ మండపాలను పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. భాను టౌన్షిప్ గణేశ మండపంలో లక్కీ డ్రాలో విజేతలకు ఎమ్మెల్యే గాంధీ బహుమతులు అందజేశారు. జనప్రియ 5వ ఫేజ్ గణేశ మండపంలో అన్న సమారాధనలో పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్ మండపంలో స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల దాత్రినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కార్తీక్ గౌడ్, సంజయ్ గౌడ్, రాకేష్, శ్రీధర్, గిరి, భగత్, రవి, శ్రావణ్, కిషోర్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, ప్రవీణ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

### మైనారిటీ గురుకులం ప్రిన్సిపాల్ టి సంగీత



అశ్వారావుపేట : లోకల్ గైడ్ :పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల యందు డేటా ఎంట్రీ ఆపరేటర్ డిఈఓ పోస్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. డిగ్రీ, కంప్యూటర్ పీజీడిసిఏ, సర్టిఫికెట్ తో పాటు అనుభవం కలిగి ఉండాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడునని తెలిపారు అభ్యర్థులు తమ దరఖాస్తులను బయోడేటాతో పాటు విద్యా అర్హత నకలు, ఆధార్ కార్డు నకలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో నేరుగా పాఠశాలలో ఈనెల 8 తేదీన నుండి 12వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని కోరారు. ఇతర వివరాలకు 7337233879 నెంబర్ సంప్రదించాలని కోరారు

## గిన్నీస్ బుక్ బాలుడికి జబర్దస్త్ కళాకారులచే సత్కారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి : లోకల్ గైడ్ :జర్నలిస్ట్ డే సందర్భంగా భద్రాచలం విచ్చేసిన జబర్దస్త్ కళాకారులు రైజింగ్ రాజు, దొరబాబు ఈ సందర్భంగా పియానో సంగీతంలో గిన్నిస్ బుక్ లో పేరు నమోదు చేసుకున్న పెదరావిగూడెం పంచాయతీలో వెంకటాపురం గ్రామం శెట్టి గోపి, మేరీ ల చిన్న కుమారుడు మొక్షిత్ కి జబర్దస్ట్ కళాకారుల చేత ఘనంగా సత్కరించారు. ఈ సత్కారాన్ని ఉద్దేశించి జబర్దస్త్ కళాకారులు మాట్లాడుతూ పిట్ట కొంచం కూత ఘనం అనే సామెత ఈ బాలుడికి సరి అయిందిగా భవిష్యత్తు లో ఎంతో ఎత్తుకి ఎదగాలని ఆ భగవంతుడు ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మొక్షిత్ ని ఆశీర్వాధించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున జర్నలిస్టుల పాల్గొని, ఈ సత్కార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్

### అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి. రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ వేణు యాదవ్.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):అనుమతులు లేని ఆసుపత్రులను నమ్మి మోసపోవద్దు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి. రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ వేణు యాదవ్. హనుమకొండ,అనుమతులు లేని దంత వైద్యశాలలను నమ్మవద్దని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి. రాంప్రసాద్ రెడ్డి డాక్టర్ వేణు యాదవులు తెలిపారు. హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో కొంతమంది అర్హత లేని నకిలీ వైద్యులు దంత వైద్యం చేయడానికి వైద్యం పేరిట ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని వారు ఆరోపించారు.నకిలీ ఇంప్లాంట్స్ తో పాటు నాణ్యతలేని మెటీరియల్స్ ను వాడుతూ ప్రజలకు మరింత అనారోగ్యానికి గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దంత వైద్యులు ప్రజల ఆరోగ్య సంరక్షణకు నేషనల్ దంత వైద్య గుర్తింపు పొందాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు విరుద్ధంగా గుర్తింపు పొందక పోవడంతో పాటు స్పెషాలిటీ పూర్తి కానీ డాక్టర్ శేషు కుమార్ జివిఎస్ డెంటల్ క్లినిక్ పేరుతో చేస్తున్న ప్రకటనలను నమ్మి మోసపోవద్దని వారు ప్రజలకు సూచించారు. ఇలాంటి నకిలీ వైద్యుల పట్ల జాగ్రత్త వహించి క్వాలిటీ ఇంప్లాంట్స్, మెటీరియల్స్ వాడే వైద్యుల వైద్యాన్ని మాత్రమే పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ వారు సూచించారు. తక్కువ ధరకే అందిస్తున్న వైద్యం పట్ల మొగ్గుచూపి విలువైన ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మనోరంజన్ రెడ్డి ట్రెజరర్ డాక్టర్ కార్తీక్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరీ కాలనీ 60 ఫీట్లు రోడ్డులో శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ ఏ-బ్లాక్ అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం డివిజన్ నాయకులు శివకుమార్, కార్యవర్గ సభ్యులు ప్రసాద్‌రావు, చంద్రమౌళి, శ్రీను, డాక్టర్ మల్లేష్, ఈశ్వరయ్య, పుల్లయ్య పాల్గొన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు వారికి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అర్చకుల ఆశీర్వచనాలు అందజేశారు. కమిటీ అధ్యక్షులు ఎస్.రమణ, కార్యవర్గ సభ్యులు కె. వెంకటేశం, మౌర్య, కిరణ్, గిరిధర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు..

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే...

### పిఎసిఎస్ ల ద్వారా రైతులందరికీ యూరియా అందిస్తాం..

### పక్కా ప్రణాళికతో పంపిణీకి కృషి చేయాలి..ఎ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, సెప్టెంబర్ .6 :(లోకల్ గైడ్)పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి శనివారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.విజయరమణా రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లాలో, పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కువగా లేకుండా నియంత్రించామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచింది పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు. పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

## వినాయక మండపాలలో పాల్గొన్న..కృష్ణమూర్తి చారి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు, కే.కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి అనేక మండపాలను సందర్శించి పూజలలో పాల్గొన్నారు. భేల్ హెచ్ఐజీ కాలనీ బాల గణేష్ యూత్ మండపంలో లడ్డూ వేలంలో పాల్గొని లడ్డూ కైవసం చేసుకున్నారు. రామచంద్రపురం సాయి నగర్ కాలనీ గల్లీ గణేష్ యువసేన, భారతి నగర్ ఏకదంతా



పార్క్, సి పార్క్ ఓల్డ్ ఎంఐజి ఏకదంతాయ టీం, ఎంఐజి కాలనీ శ్రీ సిద్ధి వినాయక టీం, కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీ, లింగంపల్లి రైతు బజార్ వినాయక సేవా సమితి, విద్యుత్ నగర్ రోడ్ నెంబర్15 సిద్ధి బుద్ధి వినాయక కమిటీ, రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ మండపాలను దర్శించి పూజా కార్యక్రమాల కోసం చందాలు అందజేశారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులు అభినందనీయం అని, వినాయకుడు దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సుజాత, సాయి వెంకట హర్షా చారి, అనిత, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఐడీఓసీ గణేష్ విగ్రహ నిమజ్జనం



నిజామాబాద్, లోకల్ గైడ్ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రతిష్టించిన వినాయకుని నిమజ్జనోత్సవం శనివారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో



నిర్వహించారు . తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుడిని అందంగా అలంకరించిన రథంలోకి చేర్చి, నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్ర సందర్భంగా దారి పొడుగున కలెక్టరేట్ లోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ ఆనందోత్సాహంతో నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఇతర అధికారులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.

## రాత్రి పూట అక్రమ యూరియా దందా జోరు..
## రైతులను పక్కదారి పట్టిస్తున్న ఫర్టిలైజర్ యజమానులు




మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 6(లోకల్ గైడ్):నవాబు పెట్ మండలం పరిధిలో ఉన్న కార్లపాడు గ్రామం చెందిన చంద్రకాంత్ అనే వ్యక్తి తన గ్రామంలో యూరియా డంపు చేసుకొని మండల కేంద్రంలో లక్ష్మీ గణపతి ఫర్టిలైజర్ షాప్ పేరుతో ఆ యజమాని అక్రమంగా యూరియా తరలింపు దందా జోరుగా కొనసాగిస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లో యూరియా సరఫరా కోసం వేలాదిమంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా. ఇది అంత పక్కన పెట్టి ఏజెన్సీలు రాత్రి సమయంలో కొందరు దుర్మార్గులు యూరియా అక్రమంగా బాబులకు తరలిస్తున్నారు. అక్రమంగా యూరియా తరలించిన వారిపై అధికారులు షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని షాపులను సీజ్ చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## గణేష్ ఉత్సవాలు మరింత భక్తిని పెంపొందిస్తాయి : క్యానం రాజ్యలక్ష్మి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,(లోకల్ గైడ్): గణేష్ ఉత్సవాలు ప్రజల్లో మరింతభక్తిని పెంపొందిస్తాయనివినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి అన్నారు. శనివారం వినాయక్ నగర్ డివిజన్ పరధిలోని ఈస్ట్ కాకతీయ నగర్, వినోభానగర్ తదితర కాలనీలలో గణేష్ మండపాలను ఆమె దర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆమె పాల్గొని, స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ మండపాల వద్ద నిర్వాహ కులు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మాలను ఆమె ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు ఓం ప్రకాష్, గోపాల్ యాదవ్ తిరుమల, జ్యోతిర్మయి,సరిత ,సుమలత తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వాటిని గుర్తించి తక్షణమే పనులు మొదలుపెట్టాలి.

వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్ చేయాలి ఆగిపోయిన రోడ్ల ను తిరిగి ప్రారంభించాలి .

నియోజకవర్గం లోని ప్రతి రోడ్డు మోటరబుల్ కండిషన్ ఉండాలి .

1000 కోట్ల వ్యయంతో నియోజకవర్గం లో నిర్మాణ దశలో, మంజూరి దశలో ఆర్ అండ్ బి రోడ్లు.

500 కోట్ల వ్యయంతో నిర్మాణ దశ లో,మంజూరు దశలో పంచాయతీ రాజ్ రోడ్లు .

1500 కోట్లతో వివిధ దశల్లో నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధి పనులు, మరో 1500 కోట్లతో రోడ్ నెట్ వర్క్ పనులు పూర్తయ్యేలా భవిషత్తు ప్రణాళికలు .

ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ). మునుగోడు నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన రోడ్లని వెంటనే రిపేరు చేయాలని, గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారిన రోడ్లను గుర్తించి త్వరితగతిన వాటిని పూడ్చివేయాలని, వర్షాల వల్ల ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని మునుగోడు శాసనసభ్యులు సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో యాదాద్రి నల్గొండ జిల్లాల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై శనివారం సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఇప్పటికే 700 కోట్ల రూపాయలతో 221 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 343 కోట్ల వ్యయంతో 120 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు దశలో ఉన్నాయని, మరొక 170 కోట్ల వ్యయంతో 4 రోడ్లను హెచ్ ఏ ఎం రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని అన్నారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఇప్పటికే 254 కోట్ల వ్యయంతో 75 రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మరొక 262 కోట్ల వ్యయంతో 58 రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ కలుపుకొని 1500 కోట్ల రూపాయలతో వివిధ దశల్లో రోడ్ల అభివృద్ధి కి పనులు జరుగుతున్నాయన్నారు.. రాబోయే కాలంలో మరో 1500 కోట్ల రూపాయలు రోడ్లకు నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వీటితో మునుగోడు నియోజకవర్గంలోని రోడ్ల నెట్వర్క్ రూపురేఖలన్నీ మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి నల్గొండ జిల్లాల అధికారులు, ఏడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్

ఆర్మూర్, ఉమ్మెడ, యంచ గోదావరి వద్ద నిమజ్జనం తీరుతెన్నుల పరిశీలన

ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

నిజామాబాద్ సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ పూజలు





నిజామాబాద్, లోకల్ గైడ్ : వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆయా ప్రాంతాలను సందర్శిస్తూ, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. వినాయకులను నిమజ్జనం చేసిన ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు, నందిపేట మండలం ఉమ్మెడ, నవీపేట్ మండలం యంచ గోదావరి బ్రిడ్జి తదితర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి, వినాయక విగ్రహాల నిమజ్జనం తీరుతెన్నులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఏ చిన్న ప్రమాదానికి సైతం ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లు, బోట్లు, మెడికల్ టీంలు, క్రేన్ సదుపాయాలు, లైటింగ్, అంబులెన్స్ తదితర వసతులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన విధులను పక్కాగా నిర్వహిస్తూ, నిమజనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. కాగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, నుడా ఛైర్మన్ కేశ వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి, మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర రథం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు, కలెక్టర్, సీ.పీ లకు స్వాగతం పలికారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు సైతం కలెక్టర్ తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సార్వజనిక్ గణేష్ మండలి సభ్యులు జెండా ఊపి శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. అందంగా అలంకరించిన సార్వజనిక్ గణేష్ మండలి శోభాయాత్ర రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విఘ్నేశ్వరుని కృపతో తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆకాంక్షించారు. కాగా, గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఆనందోత్సాహాల నడుమ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. భారీ విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేసే యంచ, ఉమ్మెడతో పాటు అన్ని మండల కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. నిమజ్జోనోత్సవం సాఫీగా సాగేలా పర్యవేక్షించేందుకు సెక్టోరల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, సరిపడా సంఖ్యలో క్రేన్లు, ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేస్తున్నాయని, బారికేడ్లు, విద్యుత్ దీపాలు వంటి వసతులు నెలకొల్పామన్నారు. నిజామాబాదు పట్టణం దుబ్బా నుండి మొదలై గాంధీ గంజ్ , పవన్ టాకీస్ , ఖిలా రోడ్ , గాజుల్ పేట్ , పెద్ద బజార్ , గోల్ హన్మాన్ , ఫులాంగ్ మీదుగా వినాయకనగర్ లోని వినాయకుల భావి వరకు చేరుకొంటుంది . నిమజ్జన శోభాయాత్రను కలెక్టరేట్ తో పాటు సీ.పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కాగా, శోభాయాత్ర సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ పి . సాయి చైతన్య తెలిపారు. లు ఉన్నారు.

## 2,కోట్ల 35,లక్షల 95, వేలు పలికిన బండ్లగూడ గణపతి లడ్డు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): వినాయక చవితి ఉత్సవాల్లో లడ్డువేలానికి ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది, గణనాధుని చేతిలో నవరాత్రులు పూజలు అందుకున్న ఆ మహా ప్రసాదాన్ని సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని, భోగభాగ్యా లు దక్కుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు ఎంతైనా వెచ్చించి వేలంలో లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడుతుంటారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ బండ్లగూడ జాగీ ర్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో జరిగిన వినాయకుడి లడ్డు వేలం పాట గత రికార్డులను బ్రేక్ చేసింది. ఎవరూ ఊహించలేని రీతిలో ఏకంగా రూ. 2 కోట్ల 31 లక్షల 95 వేలు పలికింది. ఈ భారీ మొత్తాన్ని వెచ్చించి భక్తులు లడ్డూను దక్కించుకున్నారు. దీంతో గతేడాది నమోదైన రూ. 1.87 కోట్ల రికార్డు బ్రేక్ చేశారు . కాగాఈసారి బాలాపూర్ లడ్డూ ధరను మించి కీర్తి రిచ్మండ్ విల్లాస్ లో ఓ భక్తుడు 2 కోట్ల 31 లక్ష 95 వేలకు దక్కించు కొన్నాడు.

## కామ్రేడ్ రామగిరి మల్లయ్య ఆత్మీయ సభను జయప్రదం చేయాలి: సిపిఎం మల్కాజిగిరి ఇంచార్జి లక్ష్మణ్




మల్కాజిగిరి, సెప్టెంబర్ 6, ,( లోకల్ గైడ్): ఈ నెల 7వ తేది సోమవారం మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని సంతోష్ నగర్ కాలనీ గ్రీన్ గోల్డ్ అపార్ట్ మెంట్ లో జరగబోయే కామ్రేడ్ రామగిరి మల్లయ్య ఆత్మీయ సభను జయప్రదం చేయాలనిసిపిఎం పార్టీ మల్కాజిగిరిఇంచార్జి లక్ష్మణ్ కోరారు. అనునిత్యం ప్రజల మేలు కోరుతూ, నీతి, నిజాయితీ, మానవత్వం అనే వలయంలో తనను తాను చెక్ చేసుకుం టూ, నింగికేగిన మా ప్రజా సేవకుడు కామ్రేడ్ రామగిరి మల్లయ్య అన్నారు. ఈ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ నాయకులు డిజి నరసింహారావు,కోదండరామ్, పాశం యాదగిరి,విమలక్క, కామ్రేడ్ గోవర్ధన్,సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పిఓడబ్ల్యు సంధ్య, ఐఎఫ్ టియు అనురాధ, అశ్వద్ధామ రెడ్డి, తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆర్టీసీ జస్టిస్ చంద్రకుమార్ తదితరులు హజరు కానున్నారని ఆయన తెలిపారు.ఆయనసంస్మారణార్థం జరిగే ఈ “ఆత్మీయ సభ”కు అందరికీ ఇదే మా ఆహ్వానమన్నారు

# వ్యవసాయ కళాశాలలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల భోదనాసిబ్బందితో ముఖాముఖి చర్చించారు. కళాశాల కార్యచరణ, కళాశాల యొక్క స్థాపన, అభివృద్ధి మరియు వ్యవసాయ విద్యార్థుల కోర్సులు, వారికి భవిష్యత్తులో



ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఆ తరువాత కళాశాలలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను అన్నింటిని చూసి కళాశాల సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ మరియు ఉద్యాన పంటల్లో అంతర పంటల సాగు, పంటల వైవిధ్యం, నూతన సాంకేతికతను అందిపుంచుకుంటూ విద్యార్థులకు బోదన చేయడం, క్షేత్రస్థాయి అనుభవాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కళాశాల క్షేత్ర దర్శనలో మామిడి దేశ, విదేశ వంగడాల గురించి తెలుసుకోవడం, కొబ్బరిలో వివిధ అంతర పంటలు సాగు, క్షేత్రాల్లోని ప్రతి పంటకు క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించి వ్యవసాయ విద్యని ఎంతో ఆసక్తికరంగా తెలియ జేసిన విధానాన్ని అభినందించారు. వ్యవసాయంలో రైతులు కేవలం సాంప్రదాయ పద్ధతుల్లో కాకుండా ఆధునిక పద్దతుల్లో పంటల సాగు చేయాలని, అదనపు ఆదాయం కోసం నూతన సాంకేతికతను అవలంభించాలని కోరారు. ఆ తరువాత, జీవనియంత్రణ పరిశోధనశాల, పుట్టగొడుగుల పరిశోధనశాల, భూసార పరీక్ష కేంద్రం వీక్షించి, నాలగవ సంవత్సర విద్యార్థులు చేస్తున్న కార్యచరణ ను పరిశీలించారు. కళాశాల ఇంచార్జ్ అసోసియెట్ డిన్ డా ఐ వి శ్రీనివాసరెడ్డి, కళాశాల బోధన సిబ్బంది డా ఎమ్ రాంప్రసాద్, డా కె శిరీష, డా టి శ్రావన్ కుమార్, డా డి స్రవంతి, డా జాంబమ్మ, డా జెమీమ, డా దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మూడు లక్షల కు పలికిన శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయ కమిటీ లడ్డు....



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నీ నానక్రమ్ గూడ కాలనీ లో ని శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయం కమిటీ, సింగ దాసరి కుటుంబీకుల ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడు నవరాత్రుల సందర్భంగా గణపతి లడ్డు వేలంపాట నిర్వహించారు . ఈ లడ్డు వేలం పాటలో మల్కారం విజయ్ కుమార్ 3,00,000/- మూడు లక్షల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ లడ్డూ వేలం పాటలో గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడు తమ భక్తులను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ ఉంటారని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఆ ఈశ్వర తనయుడు కు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించి ప్రతిసారి కంటే ఈ సంవత్సరం ఇంకా మెరుగైన ఉత్సవాలు చేశారని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆ విగ్నేశ్వరుడు అందరినీ చల్లగా చూస్తున్నాడని ఈ సంవత్సరం కంటే మెరుగ్గా వచ్చే సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు.

# వ్యవసాయ వర్సిటీ సిబ్బందికి 4వ తేదీనే జీతాల చెల్లిస్తున్నాం - ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య.

రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సిబ్బందికి ప్రతినెల నాలుగవ తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని ఉపకులపతి ప్రొఫెసర్ అల్తాఫ్ జానయ్య తెలిపారు. ఈరోజు కొన్ని వార్తాపత్రికల్లో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సిబ్బందికి జీతాలు ఇంతవరకు ఇవ్వలేదని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి సెప్టెంబర్ 4వ తేదీనే జీతాలు చెల్లించడమే కాకుండా, పెన్షనర్లకు కూడా పెన్షన్ పూర్తిస్థాయిలో చెల్లించామని అయన ఒక ప్రకటనలో తెలిపారు.గత 20 మాసాల నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి ప్రతినెల మూడో తారీకు లోపు జీతాలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని అలాగే, పెన్షనర్లకు కూడా పెన్షన్ ను గత పది నెలల నుండి ప్రతినెల 1వ తేదీనే చెల్లిస్తున్నట్లు ఉపకులపతి తెలిపారు.సమాజంలో బాధ్యత గల స్థానంలో ఉన్న కొందరు ప్రముఖులు పూర్తిస్థాయి సమాచారం లేకుండా విశ్వవిద్యాలయాల సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవం ఐన ఐదో తారీకు వచ్చినా కూడా జీవితాలు చెల్లించ లేదంటూ అవాస్తవాలతో కూడిన ప్రకటనలు చేయడం దురదృష్టకరమని ఉపకులపతి ఆవేదన వ్యక్తం చేశారు.

# క్రీడల్లో జిల్లాకు అంతర్జాతీయ కీర్తిని తీసుకురావాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): కలెక్టరేట్ లో క్రీడాకారులను అభినందించిన కలెక్టర్,హనుమకొండ: క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ హనుమకొండ జిల్లాకు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకాంక్షించారు.శనివారం



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆగస్టు 30, 31 వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జూనియర్ స్టేట్ మీట్ లో అథ్లెటిక్స్ లో అండర్- 16 బాలికల విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన బాలికలు, ఈనెల 23 నుండి 25 వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పదిమంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రశంసించి మాట్లాడుతూ గుంటూరులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లోనూ పతకాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, కోచ్ లు శ్రీమన్నారాయణ, రమేష్, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అన్నమయ్యపురంలో అలరించిన శ్రీహరి హరి నృత్యధామం నృత్యప్రదర్శన



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:అన్నమయ్యపురంలో, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు గారి ఆధ్వర్యంలో శ్రీహరి హరి నృత్యధామం డాన్స్ అకాడమీ వారు మూషిక వాహన, పుష్పాంజలి, నమఃశివాయతే, శ్రీగణనాథం, మహాగణపతి, బ్రహ్మమొక్కటే తదితర కీర్తనలకు అద్భుతంగా నృత్యాన్ని రూపొందించి అభినయించారు. గురువులు వి. దుర్గ శ్రీకృష్ణ మరియు జ్యోత్స్న బెన్నా సమక్షంలో విద్యార్థులు దుర్గ, నైశ్విత, సిరిజాక్షిత, ఇందు, లహరీ, సోనీ, మానస, యశస్వినీ, అభిగ్న, అనియా, రన్వితా, భవ్య, నిశ్చల, జాహ్నవీ, శృతి, తీర్థ, జస్మితా, జాహ్నవి, ప్రహసిని, సంహిత, నిత్య, నైనా, అధ్వితా, లక్కీ, ఆద్య, హర్షిత, హర్షిణీ, అనికా, విన్మై, అద్విత ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. తదనంతరం కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ గారు, సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు గారు జ్ఞాపికను అందించారు.చివరిగా శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ



# తెలంగాణ దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి

## ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం : లోకల్ గైడ్ :ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్ వో బీ నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 15 న కామారెడ్డి లో కాంగ్రెస్ బహిరంగ సభ

కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లా కేంద్రం కామారెడ్డి పట్టణంలో ఈ నెల 15 న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ ఏర్పాటుకు సమాయత్తమవుతోంది . ఈ మేరకు ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి , పిసిసి అధ్యక్షులు బి . మహేష్ కుమార్ గౌడ్ లతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో భేటీ ఐన నేతలు ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం . గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదాన్ని ఎత్తుకున్న విషయం విదితమే . అధికారంలోకి వస్తే 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ సాక్షిగా కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్?పై రేవంత్ సర్కార్ అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రభుత్వం గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. ప్రస్తుతం బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్?లో ఉండగా అమలుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్రం అడ్డుపడితే ఆ నెపం కేంద్రంపై నెట్టేసి స్థానిక ఎన్నికల్లో ప్రచారం చేసుకునేలా కాంగ్రెస్ ప్రణాళిక రచిస్తోంది. ఒకవేళ గవర్నర్ ఆమోదం పొందితే ఇచ్చిన హామీని అమలు చేశామని ప్రచారం చేసుకునేందుకు సిద్ధంగా ఉంది.

### బిసి డిక్లరేషన్ కామారెడ్డి పట్టణంలో...

బిల్లు ఆమోదం పొందకపోతే పార్టీ పరంగా 42 శాతం టికెట్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్లేలా కాంగ్రెస్ ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ఎక్కడైతే బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చామో అక్కడే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి సంబరాలు జరిపే యోచనలో కాంగ్రెస్ అధినాయకత్వం యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే కామారెడ్డి పట్టణంలో ఈ నెల 15న బీసీ రిజర్వేషన్ అమలుకు ముందడుగు వేసిన సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్, తెలంగాణ, కర్ణాటక సీఎంలు రేవంత్ రెడ్డి , సిద్ధరామయ్య పాల్గొననున్నారు.ఈ మేరకు సభకు సంబంధించిన ఏర్పాట్లను



పరిశీలించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ఆదివారం బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్?ఛార్జి మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల సూచనలు , సన్నాహక సమావేశంలో తీసుకొనే నిర్ణయాల మేరకు కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సమాయత్తమైంది .

### బిసి డిక్లరేషన్ పై ఇచ్చిన మాట నిలుపుకున్నాం

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన బిసి డిక్లరేషన్ మాటను నిలబెట్టుకున్నామని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుందన్నారు. నాడు కులగణన సర్వే జరుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వవద్దని బహిరంగంగా పిలుపునిచ్చారని గుర్తు చేశారు. వివరాలను ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తామంటూ మాట్లాడారన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు . రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలను పిలిచి కామారెడ్డి లో భారీ బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటామని పేర్కొన్నారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రవీందర్ యాదవ్

**భారాసలోని సంక్షోభాలు తొలిగిపోవాలని వేడుకోలు**

**ఇలాంటివి ఎన్నో చూసిన చరిత్ర బీఆర్ఎస్ ది**

**కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ డైరెక్షన్ లో పోరాటానికి క్యాడర్ సిద్ధం**

**రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం**

**ఇవన్నీ కాంగ్రెస్ చేస్తున్న కుట్రలో భాగమే -రవీందర్ యాదవ్**



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారిని ఉదయం ప్రత్యేకంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబంతో కలిసి తిరుమల వెళ్లిన ఆయన.. శ్రీవారిని తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లుగా వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వరుణుడు శాంతించేలా చూడాలని వేడుకున్నట్లుగా తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఇలాంటి ఎన్నో సంక్షోభాలను చూసిందని వెల్లడించారు. త్వరలోనే మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రగతిని చూశామని, రానున్న రోజుల్లో భారాసను అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధినేత కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో కార్యకర్తలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలో భాగంగా జరుగుతున్నట్లుగా అభిప్రాయపడ్డారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

# విఘ్నేశ్వరుడి కటాక్షంతో. . ప్రజలందరికీ మేలు జరగాలి

## - విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## - హనుమాన్ యూత్ సభ్యులు



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గృహకల్ప లో హనుమాన్ యూత్ సభ్యులు గణనాథుడికి చివరి రోజు ఉండడంతో పూజలు చేశారు సర్వ విఘ్నాలకు అధిపతియైన విఘ్నేశ్వరుడి కటాక్షంతో విఘ్నాలన్ని తొలగిపోవాలి ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలన్ని తొలగి వెలుగులు నిండాలని... మహాగణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ గృహకల్ప లోని దుర్గమ్మ ముందు ఏర్పాటు చేసిన గణనాథునికి శనివారం కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరికీ మంచి జరగాలని వారు భక్తి,శ్రద్ధలతో వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ఈ ఏడాది పాటు వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా అష్టఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆగణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఆగణనాధుని ఆశీర్వాధంతో ప్రకృతి కరుణించి వాతావరణం అనుకూలించి ప్రజలంతా సుఖ,సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరారు. కులమతాలకతీతంగా జరుపుకునే వినాయకచవితి నవరాత్రి పూజలు ఫలించి ప్రజల కోరికలు నెరవేరాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆవిఘ్నేశ్వరుని దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత భక్తి,శ్రద్ధలతో గణనాథుని పూజించాలన్నారు. యువత ఆధ్యాత్మిక భావంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యతతో, స్నేహభావంతో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా జిల్లా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం విఘ్నేశ్వరుని మండపం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన సేవలు చేశారు. పూజా కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు 60 వేల ఒక వంద లడ్డు తగ్గించుకున్నారు. 2వ లడ్డు 17000 ఒక 100 కైవసం చేసుకున్నారు యూత్ సభ్యులు చాకలి యాదయ్య రవి గౌడ్ సాయి చరణ్, వెంకటేష్, సాయి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# వినాయకుని భక్తితో పూజించాలి.

## - బంట్వారం ఎస్సై విమల వెల్లడి.



లోకల్ గైడ్/ బంట్వారం :వినాయకుని ప్రతి ఒక్కరూ భక్తీ శ్రద్ధలతో పూజించాలని ఎస్సై విమల తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రతిష్టించిన గణనాథుని... మండల ఎంపీడీవో రాములు, ఎస్సై విమల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు సమాజంలో శాంతియుతమైన వాతావరణం నెలకొల్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో శాంతియుతమైన వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, శాకం నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సాగర్, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శాంత కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



అల్వాల్, సెప్టెంబర్ 6,( లోకల్ గైడ్): సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా శనివారం ఓల్డ్ అల్వాల్ లోని శ్రీలక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, సభ్యుడు సుబ్బారావు నేతృత్వంలో కాలనీలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా సర్వేపల్లి రాధాకృష్ణన్ పటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతల కు, రాధా కృష్ణన్ చిత్రపటంతో కూడిన మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ అయిన గురువులు సుబ్బారావు, శంకర్, శివరాజ్, జైపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గాబ్రీలమ్మ గోపాలకృష్ణ, నాగేశ్వరరావు లను సన్మానించారు. వీరితో పాటు ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు హేమలత, దీప, పూర్ణిమ, రమ్య, అను రాధ, ప్రమీల, రోజా, విశ్వసేన చారితో పాటు మొత్తం 21 మందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షు డు నాగేశ్వరరావు మాట్లా డుతూ...సర్వేపల్లి రాధా కృష్ణన్ గొప్ప తత్వవేత్త అని, 1952 నుండి 1962 వరకు మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962 నుండి 67 వరకు రెండవ రాష్ట్రపతిగా, భారతదేశానికి ఉత్తమ సేవలందించారని ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఆయన జన్మదినమే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ప్రకటించారన్నారు. రాధాకృష్ణన్ వారికి వచ్చిన జీతంలో 25% మాత్రమే తీసుకొని, 75% ప్రధానమంత్రి సహాయ నిధికి ఇచ్చేవారని తెలియజేసిరి. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. భారతదేశం భవిష్యత్తు నేడు తరగతి గదులలో రూపొందుతుందని, నేటి బాలురే రేపటి పౌరులు గా తీర్చిదిద్దే బాధ్యత ఉపా ధ్యాయులేదని తెలిపారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచి చదువుతో పాటు



సంస్కారాన్ని, సాంప్రదాయా న్ని నేర్పాలని సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయ పడాలన్నారు. మనం ఈ భారత భూభాగం మీద పుట్టినందుకు సంతోషిస్తూ మనము కూడా దేశానికి తోడ్పడాలని, అవసరమైన సందర్భంలో మన సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఉపాధ్యా యుడు అంటే సోషల్ ఇంజనీర్ అని, విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే నిచ్చెన లాంటి వాడని మార్గదర్శకు డని తెలిపారు. సన్మానం పొందిన ఉపాధ్యాయు లందరూ వారి స్వీయ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రవి, సాయిరాం గౌడ్, మధుకర్ లు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్య విషయంలో
## జాగ్రత్తగా ఉండాలి కంటి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి

**రాజకీయాల కంటే సామాజిక కార్యక్రమాలకే ఎక్కువ సమయం కేటాయిస్తా . మరిగూడ మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో నా సొంత నిధులు 1 కోటి 25 లక్షలతో మౌలిక సదుపాయాల నిర్మాణం జరుగుతుంది . గ్రామానికి పదిమంది ధనవంతులు ఉంటారు. ఆ ధనవంతులు బయటికి వచ్చి గ్రామంలో సామాజిక కార్యక్రమాలు చేస్తే పేదరికం ఉండదు అభివృద్ధిలో తిరుగుండదు.ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్, రెడ్డి**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). మునుగోడు మండలం కోదాబక్ష పల్లి గ్రామంలో పాశం ధర్మ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు పాశం కిరణ్ కుమార్ రెడ్డి , శంకర నేత్రాలయ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటిపొర వైద్య శిబిరాన్ని



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. కంటిపుర సమస్య ఉన్నవారికి వెంటనే మొబైల్ ఆపరేషన్ థియేటర్లో అక్కడే ఆపరేషన్ చేసే విధంగా ఏర్పాటుచేసిన మొబైల్ ఆపరేషన్ థియేటర్ ని కూడా ప్రారంభించారు. మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమని ఇక్కడ ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని కంటి ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు... తనకు రాజకీయాల కంటే సామాజిక కార్యక్రమాలు చేసే దాంట్లోనే ఎక్కువ సమయం కేటాయిస్తానని... నియోజకవర్గ వ్యాప్తంగా 18 రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రభుత్వ నుండి వచ్చే నిధులను వాడుకుంటూనే నాతోపాటు దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు... ప్రతి గ్రామంలో 10 మంది వరకు ధనవంతులు ఉంటారని ఆ పది మంది ధనవంతులు బయటికి వచ్చి గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తే పేదరికం అనేది ఉండదని గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని సూచించారు.

## గణనాథుడి నిమర్జన సేవలో..అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు



అనిల్ కుమార్ యాదవ్ వినాయక నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమర్జనానికి ముందు గణనాథుడికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. భక్తులకు సకల ఆయు రారోగ్యాలు కలగాలని, సమాజం నుంచి విఘ్నాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామెల్ కార్తీక్, యువజన విభాగం నాయకులు శ్రీకాంత్, మహిళా నాయకురాలు జయ, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రసాయన శాస్త్రంలో ఒగ్గు సుజనకి పీహెచ్.డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని ఒగ్గు సుజన పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించారు. ఆమె క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా కొత్త ట్రైజెన్ ఉత్పన్నాలు, రూపొందించడం, సంశ్లేషణ, జీవ, మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన గీతం రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాలెంపాటి శ్రీమన్నారాయణ శనివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సుజన పరిశోధనలో క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యం ఉన్న నూతన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేసి, మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. ఆమె అధ్యయనం అనేక ఆశాజనక అంశాలను వెలికితీసి, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి బాటలు వేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ సుజనను అభినందించారు. ఈ విజయం ప్రపంచ ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దిశగా గీతం చేస్తున్న ఆధునిక శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబి స్తోందని వారు పేర్కొన్నారు.

## వాసవి జిగిని టెక్స్టైల్స్ ఆధ్వర్యంలో పులిహోర పెరుగన్న వితరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్).వాసవీ ,జగిని టెక్స్ టైల్స్ అధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నందు పట్టణ



ప్రజలకు పులిహోర , పెరుగన్నం వితరణ కార్యక్రమం గత పది సంవత్సరాలనుండి నిర్వహించబడుతుంది. ఇట్టి పులిహోర, పెరుగన్నం, కిచిడి వితరణ కార్యక్రమానికి ప్రతీ సంవత్సరం లానే భక్తులు అందరూ వినియోగించుకున్నారు..ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధి గా విచ్చేసిన అడిషనల్ ఎస్పీ రమేష్, డి.ఎస్.పి .శివరాంరెడ్డి,టూ టౌన్ ఎస్ ఐ సైదులు కార్యక్రమాని ప్రారంబించినారు. జగిని వెంకన్న,కోటగిరి రామకృష్ణ,కాసం శేఖర్,వేరేల్లి సతీష్,శోభా రాణి, అశోక్,రామన్న,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

-ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన

-పోల ఫౌండేషన్ చైర్మన్ కోటేశ్వరరావు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ అన్నపూర్ణ కాలనీలోని ప్రేమ సాయి కిషన్ సెల్లార్ హాలులో పోల రంగనాయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. విద్యార్థులను తీర్చిదిద్దడం లో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐ విజయ్, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి శాంతారాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఫౌండేషన్ చైర్మన్ పోల కోటేశ్వరరావు, సభ్యులు అంతీ రెడ్డి, శ్రీకాంత్, పురం ఆంజనేయులు, వనమా శ్రీనివాస్, పబ్బా శ్రీనివాస్, వాని, లలితా, వెంకట్ రావు, జితమన్యు, శివ, విద్యసాగర్, పోల రాములు, జయ్ కుమార్, రామస్వామి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులతో పాటు 70 మంది ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలి పంట పొలాల ధ్వంసం ఆపాలి

565 జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని 565 జాతీయ రహదారి బైపాస్ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సయ్యద్ హాశం, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ఉట్కూరు వెంకట్రెడ్డి లు డిమాండ్ చేశారు.

శనివారం 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గిరికబాయి గూడెం బైపాస్ లో ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పానగల్ నుండి సాగర్ రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం 14 కిలోమీటర్లు నిర్ణయించి సుమారు 1170 మంది బాధితులను గుర్తించడం జరిగిందని అన్నారు ఇంకా 35% బాధితులకు నోటీసులు కానీ నష్టపరిహారం కానీ అందలేదని అన్నారు నోటీసు నష్టపరిహారం ఇవ్వకుండా శుక్రవారం కాంట్రాక్టర్లు ఉట్కూరు వెంకట్ రెడ్డి సర్వే నెంబరు లో వరి కోతకు ఎదిగిన వరి పొలాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు ఎక్కడ పనులు పూర్తికాకముందే పంట పొలాలు ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని పంట



మీద ఉన్న పొలాలకు కొంత సమయం ఇచ్చి పనులు చేయాలని కోరారు.

**సిపిఎం మద్దతు.**

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్). 565 జాతీయ రహదారి బైపాస్ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహార ఇవ్వకుండా పనులు ప్రారంభించడం సరికాదని నష్టపరిహారం ఇవ్వాలని రైతాంగం చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. నల్గొండ పట్టణంలో ఎకరం రెండు కోట్లు ధర ఉండగా 10 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తామని రైతులను నష్టపరుస్తూ చేస్తున్న ప్రభుత్వ విధానాలు మానుకోవాలని రైతాంగానికి బహిరంగ మార్కెట్ కు రెండంతల ధర పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డిఓ అశోక్ రెడ్డికి భూ నిర్వాసితుల పోరాట కమిటీ తరఫున వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఉట్కూరు వెంకట్ రెడ్డి, మహేష్, రఘురామరాజు, మల్లారెడ్డి, దుబ్బాక నాగేష్, దుబ్బాక మల్లేష్, దొంద వెంకన్న, మర్రి ముత్తయ్య, బుర్ర శంకరయ్య, బుర్ర లింగయ్య, మందడి పద్మమ్మ, నిదానంపల్లి కృష్ణయ్య, మందడి వెంకట్ రెడ్డి, బీపంగి కిరణ్ కుమార్, ఏం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఐ.ఎఫ్.టి.యు పోస్టర్ ఆవిష్కరణ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి, ఎన్టీపీసీ, ఎఫ్సీఐ, ఈసీఐఎల్, బీడీఎల్, డిహెచ్ఈఎల్, గ్రామపంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్స్, విద్యాసంస్థలు తదితర శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల తో పాటు స్కీం వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్దన్, సహాయ కార్యదర్శి గంట నాగయ్య లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ వద్ద ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, శ్రమకు తగ్గ ఫలితం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ మరియు స్కీం వర్కర్స్ వెట్టి చాకిరి చేస్తున్నారని, వారికి శ్రమకు తగిన వేతనం అందడం లేదని, సామాజిక భద్రత ఊసే లేదని తెలిపారు. వీరి జీవన



ప్రమాణాలకు తగినట్టుగా ఆదాయం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు కాకా వికలం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 36 శాఖల్లో 40 వేల మంది కాంట్రాక్టు కార్మికులు, 90 వేల మంది ఔట్సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంతో పాటు, రెండో పి ఆర్ సి వెంటనే ప్రకటించి కనీస వేతనాలను సవరించి అమలు చేయాలని, ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ, అంగన్వాడి, సంక్షేమ, మోడల్ హాస్టల్ కార్మికులతో పాటు స్టేట్ అండ్ సెంట్రల్ సర్వీసులో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 25 లక్షల మంది రాష్ట్రంలో పనిచేస్తున్నారని తెలిపారు. మరోవైపు అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లేదని, పని స్థలాల్లో రక్షణ కరువైందని దుయ్యబట్టారు. వారికి సంక్షేమ బోర్డు ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పింఛన్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 10 గంటల పెంపును విరమించుకుని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మోటార్ ఆటో రంగ కార్మికులకు 15 ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని, నిర్మాణరంగ కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 7న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, పట్టణ నాయకులు తాలూకా ఎంకన్న, బుట్టి సైదులు, వలికి శంకర్, కట్ట గోవర్ధన్, గోలి మల్లయ్య, చింత శ్రీను, పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి బీవీ చారి తదితరులు పాల్గొన్నారు.

## సాయి గణేష్ నివాసితుల సంఘంలో అక్రమాలు

-పారదర్శక లెక్కల కోసం డిమాండ్

-అపార్ట్మెంట్ నివాసితులు అవేదన




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ డివిజన్ లోనితారానగర్‌లోని సాయి గణేష్ నివాసితుల సంక్షేమ సంఘం (రిజి.నం.1156/2007) లో అనేక అక్రమాలు జరుగుచు న్నాయని నివాసితులు ఆరోపించారు. "నివాసితుల ముఖ్య ఆవేదనలు"లెక్కలలో స్పష్టత లేకపోవడం, ఆదాయం, ఖర్చులలో అవకతవకలు, పైప్‌లైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులలో అక్రమాలు, అధిక ఖర్చులు. మెయింటెనెన్స్ చెల్లించని వారు లాభం పొందడం, సీసీ కెమెరా యాక్సెస్ కొందరికే ఇవ్వడంపై, అధ్యక్షుడు బాధ్యతలు నిర్వర్తించక పోవడం, కార్యదర్శి, కోశాధికారి అక్రమాలు గురించి ఆవేదన చెందుచున్నారు."నివాసితుల డిమాండ్లు ఏమనగా" జనరల్ బాడీ మీటింగ్ (జిబిఎం) వెంటనే ఏర్పాటు చేయాలని, చెల్లింపులు "క్యూ ఆర్ కోడ్" ద్వారా చెల్లింపులు జరగాలని, అందుకు స్కానర్ ఏర్పాటు చేయాలి, ప్రతి నెలా పారదర్శక లెక్కలు, బిల్లులతో సహా వాట్సాప్, మెయిల్‌లో షేర్ చేయాలని కోరారు. మెయింటెనెన్స్ వసూలు చేయని వారికి బైలాస్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, గత లెక్కలన్నీ రిజిస్టర్డ్ ఆడిటర్ చేత ఆడిట్ చేయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఫ్లాట్‌కి కెమెరా యాక్సెస్ ఇవ్వాలని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిపి కొత్త కమిటీని ఎన్నుకోవాలని సూచించారు. పారదర్శక లెక్కలు, కొందరు మేము సీనియర్లం మెయింటెనెన్స్ ఇచ్చాం అంటున్నారు, ఆన్ లైన్ లో స్క్రీన్ షాట్ ప్రూఫ్ చూపమని అడిగితే చూపరు, అందుకే సమాన హక్కులు, బలమైన నాయకత్వం అవసరం, లేని పక్షంలో అవినీతి ఆగదు అని నివాసితులు స్పష్టం చేశారు. అలాగే వినాయక చవితికి సంబంధించింది అలానే పెయింటింగ్ 30వేలు అంటున్నారు. అన్నదానంకు సగంకి సగం ఎక్కువ చెప్పుచున్నారు, లడ్డూల విషయంపై గొడవలు అవుచున్నయి. అపార్ట్మెంట్ వాసులు అందరు వచ్చి మాట్లాడుదాం అని రెండు గంటలు ఎదురు చూస్తే నేను మీటింగ్ రాను అని సెక్రెటరీ తెలియజేశారు. ఇందుకు కారణం కార్యదర్శి, కోశాధికారి ఈ ఇద్దరు కుమ్మక్కై అపార్ట్మెంట్ నివాసితులు ఇబ్బందులకు గురి చేయుచున్నారు. ఎట్టి పరిస్థితులలో నూతన కమిటీని ఎన్నుకోవడమే ఉత్తమం అని అపార్ట్మెంట్ వాసులు ఒక నిర్ణయానికి వచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎస్.భవాని శ్రీనివాస్, బి.లక్ష్మీ కృష్ణ, రేణుక వెంకటేశం, ఎలిజబెత్ రాణి, శ్రావణి తండ్రి యు.వెంకటేశ్వర రావు, విష్ణు, విద్యా కిషోర్ రెడ్డి, సుశీల, ఇందిరా, శ్వేతా రెడ్డి, మోహన్ లాల్, బాలకిషన్, ఎండి మున్నీర్, డి.లక్ష్మీకాంత్, తదితరులు ఉన్నారు.

## లింగంపల్లి ప్లాట్‌ఫారమ్ పై గుర్తు తెలియని మృతదేహం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2025 ఆగస్టు 26 సాయంత్రం 7 గంటల సమయంలో లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్ నెంబర్1 వద్ద సుమారు 70%-%75 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి అస్వస్థతతో పడిఉండగా గమనించారు. వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో 2025 సెప్టెంబర్ 5 ఉదయం 5.30 గంటలకు మరణించారు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే దయచేసి చందానగర్ పోలీస్ స్టేషన్‌ను కింది ఫోన్ నెంబర్ లను సంప్రదించండి. 9490617118, 8712663184

## ప్రభుత్వ విద్యపై సీఎం రేవంత్ రెడ్డి స్ఫూర్తి అభినందనీయం

గురుకులాల విద్యార్థుల హక్కుల

పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



కరీంనగర్: లోకల్ గైడ్: ప్రభుత్వ విద్యారంగాన్ని సంస్కరించాలని తీవ్రంగా కృషి చేస్తున్న తెలంగాణ సీఎం స్ఫూర్తి అభినందనీయమని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. విద్య వ్యవస్థ కోసం ఏడాదికి 40 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం చెప్పడం పట్ల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు, అలాగే ఎస్సీ బీసీ మైనార్టీ గురుకులాల్లో చదివే తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది ఇలా ఉంటే ముఖ్యమంత్రి స్ఫూర్తిని ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాధ్యతగా తీసుకొని విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రైవేటు విద్యా వ్యవస్థకు దీటుగా ప్రభుత్వ విద్య, ఎంతో పటిష్టం కావాలని సీఎం ఆలోచించడం చాలా అర్షనీయమన్నారు. అలాగే సీఎం గారు గురుకులాల్లో విద్యార్థులకు ఆరో తరగతి నుండి కంప్యూటర్, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ కోర్సులను ప్రవేశపెట్టి నేర్పించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, డెమొక్రటిక్ పేరెంట్స్ తరఫున కోరుచున్నామన్నారు

## వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదానం

- పాల్గొన్న..మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో వినాయక చవితి నవరాత్రులను పురస్కరించు కొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ.. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ).ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని ఎరువుల షాపుల దిగుమతి హమాలి రేట్లు పెంచుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి తెలిపారు.శనివారం దేవరకొండ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఫెర్టిలైజర్స్ షాప్ ల యాజమాన్యం ఏఐటీయూసీ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లూ పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు.రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గతము లో ఉన్నటువంటి రేట్లపై 15% ఆధనంగా పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి దిగుమతి హమాలి రేట్ల తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. ఆసంగటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల లక్షలాదీ ఇన్ మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జే.వెంకట్రాములు, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కోశాధికారి దాచేపల్లి రమేష్ నీలా రవి జాఫర్ ఈ లింగయ్య పాపయ్య శివ ,కొండల్ రెడ్డి ,రాములు తిరుపతయ్య రవీందర్ రెడ్డి . హమాలి యూనియన్ అధ్యక్షులు నీలా వెంకటయ్య కార్యదర్శి గోదాస్ కృష్ణయ్య ,కడారి శీను జంగయ్య దనయ్య సైదులు వీరయ్య సత్తయ్య వెంకటయ్య సత్యనారాయణ లింగయ్య అంజి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లో వినాయక మండపాల దర్శించుకున్న

-మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, సిఐ నరేష్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను అమీన్ పూర్ మున్సిపాల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ నరేష్ తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి గణపయ్య ఆశీర్వచనాలు పొందారు. పట్టణంలో వినాయక మండపాలు వైభవంగా అలంకరించ బడటం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ ఎంపీటీసీ అనిల్, కోఆప్షన్ సభ్యులు యూనుస్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కాలనీవాసులు, తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



# వైభవంగా శనేశ్వర స్వామికి చతుర్దశి తిలతైలా అభిషేక పూజలు

## పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:శ్రీ విశ్వవసు సంవత్సరం భద్రపద మాసం శుక్ల పక్షం శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే చతుర్దశి తిల తైల అభిషేక,అర్చన, ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితంఉంటుందన్నారు. ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగలు సమైక్యంగా జరుపుకుంటేనే సార్థకత : మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ మల్కాజిగిరి, జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 6, ( లోకల్ గైడ్): పండుగలను సమైక్యంగా జరుపుకుంటేనే వాటికి సార్ధకత లభిస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన దమ్మాయిగూడ, జవహర్ నగర్, కాప్రా, శ్రీనివాస నగర్, ఈసీఐఎల్, బోడుప్పల్ లోవివిధ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపాలను సందర్శించి గణనాధుడికి ప్రత్యక పూజలో పాల్గొన్నారు పూజకు హజరైన ఆయనను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వినాయక విగ్రహాలు నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు

# వే-సైదాపూర్:-సోషల్ మీడియా కో-కో ఆర్డినేటర్ గా ఆడెపు శివకుమార్ నియామకం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, హుస్నాబాద్ ,సెప్టెంబర్ 6,(లోకల్ గైడ్): సైదాపూర్ మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ గా ఆడెపు శివకుమార్ నేత నియమితులైనారు.సామాజిక మధ్యమంలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర వహించినందుకుగాను కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఆడేపు శివకుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకీ పదవి ఇచ్చినందుకు ఈ సందర్భంగా ఆయన, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ కి, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులకుకృతజ్ఞతలు

# జి యస్ టీ తగ్గింపుపై సంతోషం వ్యక్తం చేసినవివిధ రంగాల వ్యాపారస్తులు

**కేశంపేట మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ కి మండల అధ్యక్షురాలు రాధిక ఆధ్వర్యంలో పాలాభిషేకం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన వ్యాపారస్తులు మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ కంచుకోట మహేష్**




కేశంపేట (లోకల్ గైడ్).భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చి ప్రపంచంలోని వివిధ దేశాలతో పోటీపడి భారతదేశాన్ని ఉన్నతమైన స్థానానికి తీసుకొచ్చినటువంటి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూన్న చిన్న కారు వ్యాపారులకు జీఎస్టీ తగ్గింపు చేసి సామాన్యమైన వ్యాపారదారులకు చాలా మేలు జరిగే విధంగా చేయడం చాలా సంతోషకరమైన విషయం అని పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిపోయి భారతీయ జనతా పార్టీపై బురద చల్లడం మానుకొని ప్రజల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు కల్వకోలు తిరుపతి తట్టేపల్లి నరసింహా మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహాయాదవ్ జిల్లా నాయకులు పల్లెఅంజయ్య ,నరేందర్ రెడ్డి , ఐలయ్య,మండల ఉపాధ్యక్షులు, చౌడం శ్రీనివాస్, మండల కోశాధికారి పాలది శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్చార్జి లు , ఆకుల గోపాల్, నర్సింగ్, పులి శ్రీకాంత్ , మండల సీనియర్ నాయకులు భక్త వస్తల్, కుమార్ స్వామి గుప్త,తలసాని పవనుకుమార్ రెడ్డీ, కృష్ణ యాదవ్,వీరేందర్ నాయక్ , రమేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,డిల్లీ నగేష్,దాసరి మహేష్ , పందు, మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నరు.

# వంగూరి వాచకం- నవరత్నాలు

1.



జీవిత
పోరాటంలో
జీవన తరంగాలెన్నో
మది పదిల పరిచిన
సాగర లోతులెన్నెన్నో

2.మాటలు నచ్చితే
వేస్తారు పీట
మాటలు గుచ్చితే
తీస్తారు తాట.

3.వైవిధ్య ఏర్పాటు
పర్యావరణ ప్రకృతి
సమతుల సర్దుబాటు
సహజీవన సంస్కృతి

4.చెరువు
ఓ కారు పంటకు ప్రాణాధారం
మనువుజి
మరో తరానికి ఆధారం

5.చెలిమి
ఓ తరగని సిరి
తెలివి
ఓ అనంతగిరి

6.కండ్లు తడిస్తే
అనుభవం
పండ్లు ఊడితే
పరాభవం

7.మనిషి గుండెను
నడిపించేది శ్వాస
మనిషి బండిని
నడిపించేది ఆశ

8.జెండాకు జై కొడితే
కనిపించేది దేశభక్తి
అజెండాకు పదును పెడితే
బలపడేది దేశ శక్తి

9.రంగు చూస్తే
కంటికి ఇంపు
రంగు పడితే
కంటగింపు.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్ల

# మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

**నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా. బిజెపి-బీఆర్ఎస్ నాయకులవి దిగజారుడు రాజకీయాలు. గన్ మెన్ల కోసం వారి తాపత్రయం. చిల్లర రాజకీయాలు మానుకోవాలి. తప్పుడు ఆరోపణలు, విమర్శనలు చేస్తే చూస్తూ ఊరుకోం. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక బిజెపి-బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి విమర్శించారు.శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని 1 నెంబర్ వినాయక విగ్రహం వద్ద గణేష్ నిమజ్జనం రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.వారిద్దరి దిగజారుడు రాజకీయాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో నిమజ్జనం రోజు ఒకటో నెంబర్ విగ్రహం వద్దకు రావడం జరిగిందని అన్నారు. మంత్రి మాట్లాడుతుండగా తనను పైకి పిలవలేదని అక్కసుతో బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఘర్షణ వాతావరణం సృష్టించాడని ఆరోపించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.150 కోట్లతో లతీఫ్ షాప్ గుట్ట, బ్రహ్మంగారి ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టిందని చెప్పాడు తప్ప కాంగ్రెస్ చేస్తుందని చెప్పి రాజకీయాలు చేయలేదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడికి కనీస రాజకీయ అవగాహన లేదని ధ్వజమెత్తారు.ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతుంటే బిజెపి జిల్లా అధ్యక్షుడు ఇది జీర్ణించుకోలేక పోయాడని అన్నారు.ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని అక్కడి నుంచి తరలించారని అన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా రాజకీయ లబ్ది కోసం ప్రయత్నించాడని విమర్శించారు.బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే గన్మెన్ల కోసం పాకులాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో దాడులు చేయించుకుని గన్ మెన్ లు పెట్టుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు.గన్ మెన్ల కోసం ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్న వీరిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.మేము దేవుని దగ్గర ఎన్నడూ రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత 25 సంవత్సరాలుగా అభివృద్దే ధ్యేయంగా, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాడని అన్నారు. వ్యక్తిగతంగా, పరోక్షంగా 10 వేల మందికి సహాయం అందించాడని అన్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నోటి దురుసు వలన గత ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్లతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని గెలిపించడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి, ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.రెండు మూడు పార్టీలు మారిన వ్యక్తి కూడా యూరియాపై చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, స్థాయిని మించి మంత్రిపై విమర్శనాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజక వర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నాడని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు.మాజీ ఎమ్మెల్యేను ప్రజలు గత ఎన్నికలలోనే చీకొట్టారని, అతనిని ఎప్పుడో మరిచిపోయారని అన్నారు.చిల్లర రాజకీయాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మేము సహనం కోల్పోతే గణేష్ నిమజ్జనం రోజే వారిద్దరికీ గన్ మెన్లు వచ్చేవారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన సాగుతుందని పేర్కొన్నారు.అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు.రాజకీయ లబ్ది కోసం బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుంటారని విమర్శించారు.ఎక్కడ లేని విధంగా నల్లగొండలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు ఉందని ధ్వజమెత్తారు. గణేష్ నిమజ్జనం రోజు నల్లగొండలో జరిగిన సంఘటనే నిదర్శనం అని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిటీ సభ్యుడు కుసుకుంట్ల రాజిరెడ్డి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా అశోక్ సుందర్, నాయకులు బొజ్జ శంకర్, సురిగి వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, ఇటికాల శ్రీనివాస్, పిల్లి యాదగిరి యాదవ్, పెండెం పాండు,ఎగ్గడి సుజాత, బొబ్బలి స్వరూప రెడ్డి, పిల్లి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిన కూడా భోజనంలో నాణ్యత పెరగడం లేదు .

**మర్రిగూడ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల హాస్టల్ తనిఖీ . వండిన ఆహారం, రోజువారి మెనూ పరిశీలన . ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీలు .1 కోటి 25 లక్షల సొంత ఖర్చుతో కస్తూరిబా పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు బాత్రూమ్స్ లెట్ రూమ్స్ ను పరిశీలన . ఆట స్థలం కాంపౌండ్ వాల్, మురుగునీటి ట్యాంక్ నిర్మాణాలపై పలు సూచనలు . కస్తూరిబా బాలికల పాఠశాల కాంపౌండ్ వాల్ లోపల ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని ఏఈ కి ఫోన్ లో ఆదేశించిన ఎమ్మెల్యే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. . (లోకల్ గైడ్). నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనిఖీ చేశారు . విద్యార్థినుల డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్, వంటగది, బాత్రూంలు, లెట్ రూమ్ లు పరిశీలించి నాన్యమైన భోజనం పెదుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.... ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత ఉండడం లేదని అన్నారు... అనంతరం మోడల్ పాఠశాలను పరిశీలించారు తరగతిగదులు ఆటస్థలం పరిశీలించి మోడల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీ ఉంటుందని, వారందరూ వచ్చి మోడల్ పాఠశాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయని విషయాలకు సంబంధించి పరిశీలన చేసి పరిష్కరిస్తారని తెలిపారు అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు చేరుకొని 1 కోటి 25 లక్షల తన సొంత



ఖర్చుతో నిర్మిస్తున్న తొమ్మిది నూతన తరగతి గదులను, 30కి పైగా బాత్రూంలు లెట్ రూమ్ లను, మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు... కస్తూరిబా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు... కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు ఆడుకోవడానికి నూతన ఆటస్థలం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.. మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆట స్థలాన్ని ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉంటే అంతవరకు విస్తరించాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తోపాటు , మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలి.

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్). గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు . శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు ,పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు



అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# సొల్లు మాట్లాడే వారికి ఇది గుణపాఠం

**- మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం.**
**- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం.**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసులు రెడ్డి.**

గద్వాల, లోకల్ గైడ్ : సొల్లు మాటలు మాట్లాడే టిఆర్ఎస్, బిజెపి నాయకులకు ఇది ఒక గుణపాఠం అని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శనివారం గద్వాల పట్టణ సమీపంలోని దౌదర్పల్లి దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ళను మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ చేతుల మీదుగా గృహప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో



అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని గత పది సంవత్సరాలలో నిరుపేదలకు ఇల్లు కట్టించాలని తపన ఆనాటి ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల మందికి ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 9 కోట్లు మంజూరు చేశామని వాటి ద్వారా ఇల్లు నిర్మించు కుంటారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలని తలంపుతో వారికి



అనేక విధాలుగా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల విద్యుత్తు 500 గ్యాస్ సబ్సిడీ సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ కొరకు 21 వేల కోట్లు ఖర్చు చేశామని రైతులకు వరి పండిస్తే 500 బోనస్ అందజేసినట్లు తెలిపారు. అలాగే రైతు భరోసా ప్రతి పంటకు ఇస్తున్నామని తెలిపారు. ధరణితో ఇబ్బందులు పడకుండా భూభారతి ప్రవేశపెట్టి రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జిపిఓ కేటాయించినట్లు ప్రతి మండలానికి 20 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించినట్లు మంత్రి తెలిపారు. ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిచే ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందాలనే తలంపుతో మంత్రి శ్రీనివాసులు రెడ్డి కృషి చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదవారి సంక్షేమ పథకాలు ఆగరాదని ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆనాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా అనేకమంది రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశాలు చేసుకున్న మహిళలకు శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో పేదలకు ఎలాంటి ఇల్లు నిర్మించలేదని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. అలాగే విద్య ప్రతి ఒక్కరికి అందాలని 22,500 కోట్లతో ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఏళ్ళు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరుడు గా చేసేందుకు వారికి పెట్రోల్ బంకులు ఇంకా ఇతర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోషి మాట్లాడుతూ 75 కోట్లతో మొదటి దశ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 560 పూర్తి చేశామని రెండవ విడత 715 ఏళ్ల నిర్మించినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో స్కూల్ కమిటీ హాల్ నిర్మించినట్లు సమీపంలోనే మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారు సొంత ఇంటిని వారే నివసించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంత ఇంటి కల నెరవేరిందని మంత్రులకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉన్నా వారికి తప్పక ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి మొదటి విడతగా లక్ష రూపాయలు జమ చేస్తే వాటిని బ్యాంకర్లు అప్పు క్రింద జమ చేసుకుంటున్నారని, దానిని పరిశీలించాలని మంత్రులకు తెలిపారు. త్వరలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని వసతులు కల్పిస్తామని, మిగతా నిర్మించిన ఇళ్లను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులందరూ కేటాయించిన గృహాలలో తప్పకుండా ఉండాలని, అద్దెకు ఇవ్వడం గానీ, అమ్ముకోవడం ఇలాంటి చర్యలకు పాల్పడితే మంజూరైన ఇంటిని రద్దు చేస్తామన్నారు. అంతకుముందు మంత్రులకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన వారితో మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది కోట్ల రూపాయల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల రుణాల క్రింద అందజేశారు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మంత్రులు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో అలివేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానం లోకి రావాలి.

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను వారి శ్రీమతి గజాల అంజుమ్ అక్తర్ తో కలిసి సందర్శించారు. చైల్డ్ కేర్ సెంటర్ లోని చిన్నారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ జీవితం ఘర్షణలతో కూడుకొని ఉన్నదని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని, ముఖ్యంగా పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. చదువుకునేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు, సౌకర్యాలను కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, భారత రాజ్యాంగం చదువుకునే హక్కును కల్పించిందని అన్నారు. గొప్పవారు కావాలనే పట్టుదల,సంకల్పం తో చదువుకోవాలని, ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని ,అప్పుడే సమాజంలో గౌరవంగా బ్రతకగలుగుతామని తెలిపారు. దాతల సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను నడిపిస్తున్న నిర్వాహక అధ్యక్షులు నాగసేనారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం, 43 మంది అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా చైల్డ్ కేర్ సెంటర్ లోని పని చేస్తున్న వారిని ఆయన సన్మానించారు. చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగసేనారెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రారంభించిన చారుమతి చైల్డ్ కేర్ సెంట్రల్ ద్వారా ఇప్పటివరకు 500 మందికి చదువులు నేర్పించి వారిని పెద్దవారిని చేయడం జరిగిందని, అందులో చాలా మంది ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంతమంది వివిధ ప్రొఫెషన్లలో స్థిరపడ్డారని తెలిపారు. దాతలు,స్నేహితులు, ఇతరుల సహాయంతో ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, ఎల్ఐసి పాలసీదారుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్ట వెంకటరెడ్డి, సి డబ్ల్యు సి సభ్యులు వెంకన్న,డిపిసి సభ్యులు గణేష్ ,సిడిపిఓ నిర్మల, మేనేజర్ శ్రీలత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## సరితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు



గద్వాల, లోకల్ గైడ్:మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహా నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్యకార, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు ప్రోగ్రాం అనంతరం సరిత ఇంటికి చేరుకున్నారు. అనంతరం అతిథులుగా విచ్చేసిన మంత్రులను సరిత దంపతులు సన్మానించారు. వీరితో గద్వాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, యువజన నాయకులు పెద్దఎత్తున ఉన్నారు.

## పట్టణాలలో పాలన సమర్థవంతంగా జరగాలి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ,

సుల్తానాబాద్ మున్సిపాలిటీ ల పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, సెప్టెంబర్ 06 : (లోకల్ గైడ్)పట్టణాలలో పాలన సమర్థవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం మంథని , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ల పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో రోడ్లపై పశువులు ఉండకుండా గోశాలలకు తరలించాలని, కోతుల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో నివసించే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నీటి సరఫరా చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా రోడ్లపై ఎలాంటి చెత్త లేకుండా చూడాలని, వీధి కుక్కలు పందులను ఊరికి దూరంగా తరలించాలని అన్నారు.పట్టణ ప్రణాళిక విభాగంలో భాగంగా ఎటువంటి ఆక్రమణలు రోడ్లపై లేకుండా చూడాలని, అనుమతి లేని నిర్మాణాలను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటి పన్ను ఆస్తి పన్ను డెడ్లైన్ ప్రకారం 100% వసూలు చేయాలని , పట్టణాల్లోని మురికి కాలువలు, నాళాలలో సిల్టును పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి , అమృత్ 2.0 క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు మంథని వెంకన్న, సుల్తానాబాద్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి పునాది

## బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ సెప్టెంబర్ 6 (లోకల్ గైడ్): ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి పునాది లాంటిదని విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పుతూ వారికి బంగారు బాటను చూపుతున్న ఉపాధ్యాయుల వృత్తి ఎంతో గొప్పదని బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మిడ్జిల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను గౌరవించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయుల త్యాగమే సమాజ నిర్మాణానికి పునాది అని, వారి సేవలను గుర్తించి ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి అందర్నీ అలరించారు. మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మాజీ యంపిటిసి మొహమ్మద్ గౌస్, సంపత్ కుమార్, బాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎండి జహీర్, ఉస్మాన్, అశోక్ కుమార్, కేశవ్, ఆజాం, కోట్ల పర్వతాలు, పసుల శివ, ఏదుల శివ, లింగం లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గణనాథున్ని సందర్శించిన సినీ నటుడు మురళీమోహన్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్ కాలనీ సాగర సంఘం ఆధ్వర్యంలో వినాయక పూజ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు, సినీ ప్రముఖుడు మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ సాగర సంఘం గౌరవ సలహాదారులు మోడల నరసింహసాగర్, మోడల ఆంజనేయులు సాగర్, గ్రేటర్ సాగర సంఘం అధ్యక్షులు మోడల రవి సాగర్, అంజయ్యనగర్ సాగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సాగర్, కోశాధికారి మోడల రవికుమార్ సాగర్, గుంటి కృష్ణ సాగర్, ఉపాధ్యక్షులు సురరాజు సాగర్, చిలుక సురేష్ సాగర్, వేముల రామకృష్ణ సాగర్, మహిళా సగర సంఘం గౌరవ సలహాదారు దిండి సునీత సాగర, మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుక రాధా, ప్రధాన కార్యదర్శి మోడల రాజ్యలక్ష్మి, ఉప కోశాధికారి సూర చిన్నసాగర్, ప్రచార కార్యదర్శి మోడల వెంకటేష్ సాగర్, యువజన సంఘం అధ్యక్షుడు కె.పి.వెంకటేశ్ సాగర్, కోశాధికారి జి. సత్యనారాయణ సాగర్, కార్యవర్గ సభ్యులు దిండి వీరభద్ర సాగర్, కె. నరసింహ సగర్, చీర్ల మహేష్ సాగర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తెలంగాణ రైతుల సమస్యలు కోసం గలమెత్తిన ఎంపి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణలో యూరియా రైతులు ఇబ్బందులను గమనించి పార్లమెంట్ లో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ప్రస్తావించి మరీ సమస్య పరిష్కరించడానికి కృషి చేసిన ఆయన పనితనానికి నిదర్శనం అని బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.సింగరేణి కార్మికులకు పెన్షన్ పెంచాలని పలుసార్లు పార్లమెంట్లో తన గళం ఎత్తడం,పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మాట్లాడి,రామగుండం,మంచిర్యాల,బెల్లంపల్లి రైల్వే స్టేషన్లలో పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని మాట్లాడి ఈ ప్రాంత ప్రజలకు ఎంతోమేలు చేసిన ఎంపికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.ముఖ్యంగా బెల్లంపల్లి రైల్వేస్టేషన్ లో తప్పకుండా వందేమాతరం రైలు ఆపాలని,అదికూడా అక్టోబర్ 2న ఆగేలా కృషి చేయాలని పట్టణ కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశంలో నాయకులు గెల్లి జయరాం యాదవ్,కటకం సతీష్,గెల్లి రాజలింగు యాదవ్,రోడ్డ శ్యాం,జావిద్ ఖాన్,పోతరాజుల శ్రీనివాస్,మహమ్మద్ ఓజీయూర్,పూర్ణచందర్,మంగమూర్తి,రాజరత్నం,లక్ష్మణ్ చారి,దెబ్బట రమేష్,కృష్ణ మోహన్,పీక లక్ష్మణ్,మహమ్మద్ ఇక్రుద్దీన్,ఖాజా పాషా,ఇలయాస్,అల్లం కిషన్,మత్తమారి జగన్,ఒడ్డి సమ్మయ్య,రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులపై జీఎస్టీ పన్ను భారాన్ని తగ్గించి దేశ ప్రజలకు ప్రధాని మోడీ పండుగ కానుక ప్రకటించాడు..

జీఎస్టీ తగ్గిస్తే దేశం నష్టపోతుందని... కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం కన్నా సిగ్గుమాలిన వాదన ఇంకొకటి లేదు .నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ).నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల పైన పన్ను 18%, 12% నుంచి,5%,0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు.అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ కిబిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. . శనివారం. నల్గొండ జిల్లా కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర బిజెపి నల్గొండ అధ్యక్షులు డా౹౹ నాగం వర్షిత్ రెడ్డి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ ప్రజల కోసం నిత్యావసర సరుకులపై పన్ను భారాన్ని తగ్గించి, వారికి ప్రధాని మోదీ పండుగ కానుక ఇస్తే... దీనివల్ల దేశం నష్టపోతోంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం కన్నా సిగ్గుమాలిన వాదన ఇంకొకటి లేదన్నారు.ప్రపంచ దేశాలు ఆంక్షలకు, అధిక పన్ను కు భయపడుతుంటే,వాటన్నటినీ బేఖాతరు చేసి దేశ ప్రజలపై పన్ను భారం తగ్గించిన ధైర్యంగల దేశం భారతదేశమని,దమ్మున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ ని అన్నారు.జీఎస్టీ సంస్కరణలతో మధ్యతరగతి ప్రజలకు దసరా, దీపావళి పండుగలను ముందే తీసుకొచ్చిన మన మోదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ ,బిజెపి నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి ,, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు పకీరు మోహన్ రెడ్డి ,బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం , గడ్డం మహేష్ , ఓబీసీ మోర్చా మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ,యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,బిజెపి నాయకులు మంగలపెల్లి కిషన్ ,, బీపంగి జగ్జీవన్ ,,శివరామకృష్ణ , బలరాం , మధు , శాంతి స్వరూప్ , నీరజ ,తార . శ్యామ్ , విజయేందర్ రెడ్డి , గిరి ,మేకల అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జన ఉత్సవాలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శనివారం భక్తులు అంగరంగ వైభవంగా నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకున్నారు .పట్టణంలోని స్థానిక పోచమ్మ చెరువు వద్ద పోలీస్ మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో నిమజ్జనం ఉత్సవాలను ఏర్పాటు చేశారు.నిమజ్జన ఉత్సవాలకు వినాయక వాహనాలలో తరలి వెలుతున్న భక్తులకు స్థానిక దుర్గా బ్యాంగిల్స్ స్టోర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పులిహోర మంచినీళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గోవింద్ ప్రజాపత్ మాట్లాడుతు నిమజ్జనం ఉత్సవాలకు తరలి వెళ్లే భక్తులకు ప్రసాదం,మంచినీళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని,తాము ప్రతి సంవత్సరం ఇదే విధంగా భక్తుల కోసం ప్రసాదం,మంచినీళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లా....

మంచిర్యాల డిసిపి భాస్కర్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని,భక్తులు శాంతియుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని మంచిర్యాల డిసిసి భాస్కర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని100ఫీట్ల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాకయకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపిని అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,ఎండి పిల్లి రవి లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లి శాంతి,ఐక్యతతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు.భిన్నత్వంలో ఏకత్వంగా ప్రతి పండుగను వేడుకగా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు.అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్,మేనేజింగ్ డైరెక్టర్ లు మాట్లాడుతు వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుండి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని,వారి సహకారం,ఆశీర్వాద బలంతో పలు సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతు విజయవంతంగా ముందుకు వెళు _న్నామన్నారు.అనంతరం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాలతో సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం,డైరెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వినాయక మండపాలను సందర్శించిన

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ గ్రామంలో మాజీ సర్పంచ్ అంతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయక మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రారంలోని శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేట మండలంలోని పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



వరంగల్ ( లోకల్ గైడ్ ) : తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం శనివారం రోజున వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, ఇల్లంద, చంద్రు తండా గ్రామాలలో పత్తి, వరి,మొక్కజొన్న పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ %ణతీ. చా%. విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేయాలని అన్నారు .అలాగే రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500 %ూాపీ%) ఎకరాకు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లనికామైడ్ 0.25 మీ. లీ. చొప్పున 200 %శ్రీణ% నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగులు , ఆకు మాడు తెగులను గమనించాము.ఈ కత్తెర పురుగు నివారణకు ఎమమెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 80 గ్రా చొప్పున మొవ్విలో పడే విధంగా పిచికారి చేసుకోవాలని, అలాగే ఆకుమాడు తెగులు నివారణగా ప్రొపికోనజోల్ అనే మందును ఎకరాకి 200 %ఎశ్రీ% పిచికారి చేయాల్సిందిగా సూచించారు. ఆలస్యంగా వరి సాగు చేసేవారు కలుపు యాజమాన్యం పై జాగ్రత్త వహించాలని,నీరు చాలా రోజులు నిల్వ ఉన్న వరి పొలాల్లో సల్ఫైడ్ ఇంజురీ వల్ల వేర్లు కుళ్ళిపోవడం గమనించామని, వెంటనే నీరు తీసేసి పొలాలను ఆరా పెట్టాలని సూచించారు. అలాగే పొటాష్ లోపం నివారణకు (13- 0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలి రైతులకు సూచించారు. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్. విశ్వతేజ, డాక్టర్ శేషు, డాక్టర్ డి. వీరన్న, మండల వ్యవసాయ అధికారి పి.విజయ్ కుమార్ ,%ూజుూ% శరత్ పలువురు అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైసిటీ రెస్టారెంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ జక్కుల



బిహనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారంలో ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న ట్రై సిటీ రెస్టారెంట్ ను శనివారం 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత- వెంకటేశ్వర్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ ను ప్రారంభించడం ముందుగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు డివిజన్ నగర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది పేద మధ్యతరగతి ప్రజల ధరలకు అనుగుణంగా మంచి రుచికరమైన భోజనం అందించాలని కోరడం జరిగింది. ట్రై సిటీ రెస్టారెంట్ ప్రొప్రైటర్స్ బానోత్ వినోద్ కుమార్ సుజాత, గడ్డం భార్గవ్, చిట్యాల సతీష్, లకావత లక్ష్మణ్, లకావత్ వెంకట్రాం మాట్లాడుతూ అరేబియన్ మండి బేకరీ ఐటమ్స్ కిట్ పార్టీకి అదేవిధంగా క్యాటరింగ్ సౌకర్యం కూడా కలదు భీమారంలో సరైన ఫుడ్ లేదు అని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. 20 సంవత్సరాల అనుభవం ఉంది మంచి భోజనం అందించలే ఉద్దేశంతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి ఐటెం లో 30% వరకు డిస్కౌంట్ పది రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. దీనిని నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య, మాజీ ఎర్రగట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ బూర సురేందర్ గౌడ్, సోషల్ మీడియా డివిజన్ అధ్యక్షులు గడ్డం భగత్, మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి శ్రేయోభిలాషులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం కింద అర్హులైన వారికి దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలి.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). కుటుంబ పెద్ద చనిపోయిన పరిస్థితుల్లో కుటుంబానికి సహకారంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఒకేసారి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారిని దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. శనివారం ఆమె చండూరు తహసీల్దార్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న కుటుంబ పెద్ద ఒకవేళ ఏదైనా కారణం చేత మరణించి ఉంటే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అతిపెద్ద కుటుంబం అర్హులని, ఈ పథకం కింద అవసరమైన ధ్రువపత్రాలు జతచేస్తూ దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో వారి కుటుంబ సభ్యుల అకౌంట్లో 20 వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ చండూరు మున్సిపాలిటీలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో దరఖాస్తులను స్వీకరణ వేగవంతం చేయాలని,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై మున్సిపల్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువమంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని సూచించారు.తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పరిశీలించారు. చందురు డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి కేజీబీవీ పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్, వాష్ ఏరియాను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..రామకృష్ణ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఓల్డ్ హఫీజ్‌పేట్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు నిమ్మల రామకృష్ణ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.కుటుంబ సమేతంగా హెూమం, పూజా కార్యక్రమాలలో పాల్గొన్న రామకృష్ణ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హఫీజ్‌పేట్ డివిజన్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వినాయకుడు అందరి మనసులోని కోరికలు తీర్చాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**బీఆర్ఎస్ అసత్యప్రచారాలు వెనక్కు తీసుకోవాలి**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ చైర్మన్ కిరణ్ కుమార్**




ములుగు జిల్లా వెంకటాపురం : లోకల్ గైడ్ :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ఎంపీ గెస్ట్ హౌస్ ఆవరణలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మొన్న చేపట్టిన యూరియా కొరత రాస్తరోకలో ఎటువంటి నిజం లేదని, వెంకటాపురం మండలంలో యూరియా కొరత లేనప్పటికీ కావాలని దృష్ట ప్రచారం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ వడిగడుతుందని, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంకటాపురం మండలంలోని యూరియా ఖరీఫ్ సీజన్ కు 800 మెట్రిక్ టన్నులు వినియోగం ఉండగా, ఇప్పటికే 600 మెట్రిక్ టన్నులు రైతులకు ఇవ్వడం జరిగిందని, వ్యవసాయ శాఖ పరిధిలో సుమారు 100 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నదని, అదనపు నిలువ కొరకు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే వ్యవసాయ శాఖ వారితో సంప్రదించి అదనంగా 30 మెట్రిక్ టన్నుల నిలువలో పెంచుట కొరకు హామీ ఇచ్చారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలను మబ్బే పెట్టుటకు బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తుందని, తక్షణమే కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాకలను వెనుక్కు తీసుకోవాలని, లేదంటే స్థానిక ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ పరాజయం అవ్వడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చిట్టి మల్ల దేవా, యాసం రమేష్, రైతులు సురేష్, బోటా విజయ్, షేక్ షంషుద్దీన్, బొల్లె పురుషోత్తం, సువ్వ వెంకటేష్, చెల్లూరు పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో డాక్టర్ నాగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బత్తెనపల్లి, బట్టిగూడెం గ్రామాల్లో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరుగురికి జ్వరం రావడంతో వారికి ఆర్ డీ టీ మలేరియా పరీక్షలు చెసారు. మలేరియా లేదని మాములు జ్వరంగా నిర్ధారించి మందులు అందించారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం, రెండు గ్రామాల్లో కూడా రాఫీడ్ ఫీవర్ సర్వే చేసినట్లు తెలిపారు.చిన్నపిల్లకు వ్యాధినిరోధక టీకాలు వెయ్యడం, పిల్ల తల్లులను,గర్భిణీ స్త్రీలను పరీక్షించినట్లు డాక్టర్ తెలిపారు. గర్భిణి స్త్రీలు సురక్షితమైన ప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావలెనని అన్నారు. జ్వరం వస్తే ఆశ్రద్ధ చెయ్యకుండా పీ హెచ్ సీ కి రావాలని, అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ నాగేష్ తెలిపారు. వర్షాకాలం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లు నిల్వలేకుండా చూసుకోవాలని దోమ తెరలను, వినియోగించుకోవాలని, ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని వచ్చిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, మెడికల్ ఆఫీసర్ బాబురావు, హెచ్ ఈ వో సంధ్య, ఎమ్ హెల్ హెచ్ పీ రాజేశ్వరి, ఏ ఎన్ ఎమ్ వరప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ఆశా కార్యకర్తలు జోగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కల్పతరువుగా మారిన కన్నాల గ్రామపంచాయతీ భూములు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో సర్వే నంబరు60లోని 55ఎకరాల18గుంటల ప్రభుత్వ భూమిని ఇందిరమ్మ గృహాలకు కేటాయించాలని బెల్లంపల్లి రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.శనివారం వారు మాట్లాడుతు కన్నాల గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమి ఇతర సర్వే నంబర్లులో వందల ఎకరాలు ఉన్నాయని,కొంతమంది బడా వ్యాపారస్తులకు,ప్రజాప్రతినిధులకు లావని పట్టా చేసి రియల్ ఎస్టేట్ చేసుకొనడానికి అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గుట్టలకు పట్టాలిచ్చిన అధికారులను తక్షణమే ఉద్యోగాల నుండి తొలగించాలని,ప్రభుత్వ అసైన్డ్ భూములు అనర్హులకు లావని పట్టాలు కేటాయించి,లావని పట్టాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు,నాల పర్మిషన్ లు,గత ప్రభుత్వంలో అసైన్డ్ కమిటీలే లేవని,లావని పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.ఎర్రకుంట చెరువుపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి యధావిధిగా ఎర్రకుంట చెరువు పనులను యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభించాలని,నియోజకవర్గంలోని కన్నాల ప్రాంతంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు రాజకీయ పలుకుబడి కలిగిన ప్రజా ప్రతినిధులు కరోనాకాలం వినియోగించుకొని కొంతమంది భూకబ్జా మాఫియా వ్యక్తులు గుట్టలను నామరూపాలుగా లేకుండా చేసి ఆ మట్టిని అక్కడ ఉన్నటువంటి చెరువులో నింపి చెరువు కూడా లేనివిధంగా ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని,ఈ వ్యవహారంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కూడా వత్తాసు పలికారు అని ఆరోపించారు.ఈ ప్రాంతమంత బఫర్ జోన్ క్రింద వస్తుందని,అయినా యదేచ్ఛగా తిరుమల హిల్స్ పేరుతో ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని,తిరుమల హిల్స్ తో పాటు ఇంకో 2పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారని,ఇప్పటికైనా బెల్లంపల్లి ఎమ్మెల్యే చొరవ తీసుకుని గుట్టలను తొలగించడానికి సహకరించిన నాయకులపై,ప్లాట్లు విక్రయిస్తున్న తిరుమల హిల్స్ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఇరిగేషన్,రెవెన్యూ సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు టి మని రామ్ సింగ్,ఎండి చాంద్ పాషా,అంబాల మహేందర్,గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు తమకు నచ్చిన రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలి

- మహిళలు ఆర్థికంగా ఎదగాలి

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్:శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సీ మహిళకు ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత నిమిత్తం వివిధ రంగాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు కుట్టు మిషన్ లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ లు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలు తమ కుటుంబాలకు ఆర్థిక తోడ్పడుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. కుట్టు మిషన్ లో నైపుణ్య శిక్షణ పొందిన మహిళల ఆర్థిక అభివృద్ధికి వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. చదువుతోపాటు మహిళల్లో ఉపాధి కల్పనకు గాను ఉచిత నైపుణ్య శిక్షణలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంత యువతను కూడా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా మరిన్ని ఉచిత శిక్షణ కేంద్రాలను నిర్వహించేందుకు తల వంతు సహకారం అందిస్తానని స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, టెక్నికల్ ట్రైనింగ్ ఇంచార్జ్ ప్రసన్న లు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్ లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

-అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాట..సుధా శ్రీనివాస్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్‌పూర్ మున్సిపాల్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ హెూమ్స్, భారత్ నగర్, రాఘవేంద్ర కాలనీ, నందన్ హెూమ్స్, గ్రీన్ మీడోస్,



గీతా హెూమ్స్, సాయి కృప కాలనీలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకు లు కాట సుధాని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం లో ఎన్సిసి విద్యార్థుల సేవలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :తానూర్ మండలంలోని భోసి గ్రామంలో కొలువైన శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భోసి ఉన్నత పాఠశాల ఎన్సీసీ విద్యార్థులు స్వచ్ఛందంగా సేవలు నిర్వహించారు. భోసి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాజశేఖర్ ఎన్సిసి నిర్వాహక అధికారి ఉపాధ్యాయురాలు వందన ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని దర్శనానికి వచ్చిన భక్తులను ఎన్సిసి విద్యార్థులు క్రమమైన వరుసలో వెళ్లడానికి శోభాయాత్ర సజావుగా సాగించడానికి సహకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆహారాన్ని వడ్డించడం, త్రాగు నీటిని సరఫరా చేయడం వంటి కార్యక్రమాలలలో పాల్గొని సేవభావం చాటుకున్నారు. ఎన్సిసి విద్యార్థులు చేసిన సేవలకు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆకర్షితులయ్యారు విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులను కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు మండల విద్యాధికారి నరేందర్ ప్రధానోపాధ్యాయులు జి.రాజశేఖర్ ఎన్సిసి అధికారి ఉపాధ్యాయురాలు వందన లు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణను సన్మానించిన కొయ్యల ఏమాజి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సామాజిక ఉద్యమ నాయకులు ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,నాయకులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్,అధికార ప్రతినిధి కృష్ణ దేవరాయలు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ఉన్న జ్ఞాపికను ఆయనకు బహుకరించారు.తాండూరు మండల కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్,పుట్ట కుమార్,శ్రావణ్ కుమార్,సంఘర్ష శీతల్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా గణేష్ నిమ్మజ్జన శోభాయాత్ర



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు శోభాయాత్ర వైభవంగా కొనసాగుతోంది. గణపతి బొప్పా మోరియా వంటి నినాదాలతో ,బ్యాండ్ మేళ సౌండ్ ,డ్యాన్స్ లతో కనుల విందుగా ఉంది . గంజ్ , స్టేషన్ రోడ్ ప్రాంతం భక్త జన సందోహంగా కనిపిస్తోంది . శుక్రవారం రాత్రి 9:30 గంటలకు మొదలైన శోభాయాత్ర శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. 9 రోజుల పాటు విశేష పూజలందుకున్న వినాయకులను అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక వాహనాల్లో నిమజ్జనానికి తరలిస్తున్నారు. ఇట్టి శోభాయాత్రరాత్రి 10 గంటల వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయి.వివిధ రూపాల్లో ఉన్న గణేశులను, శోభాయాత్రను తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున కామారెడ్డికి చేరుకున్నారు. వేలాది మంది రాకతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి క్రమ సంఖ్య నంబర్ పద్ధతిని తొలగించడంతో గణేశులను ఇష్టానుసారంగా వివిధ రూట్లలో నిమజ్జనానికి తరలిస్తున్నారు. దాంతో శోభాయాత్ర ఆలస్యంగా కొనసాగుతోంది . శనివారం సాయంత్రం కొద్దిపాటి వర్షం జల్లులు పడటంతో కాసేపు ఆటంకం కల్గినా ,ఆ తర్వాత వర్షం తగ్గడంతో శోభాయాత్ర ఏదావిదిగా కొనసాగింది .రేపు ఆదివారం రాత్రి చంద్ర గ్రహణం ఉన్న దృష్ట్యా శనివారం అర్ధ రాత్రి లోగా శోభాయాత్రను త్వరగా ముగించేలా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కామారెడ్డి పట్టణం నుంచి శోభాయాత్రగా బయకుదేరిన వినాయకులను పట్టణ సమీపంలో గల టేక్రియాల్ చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. చెరువు వద్ద అధికార యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేశారు . పెద్ద గణనాథులను చెరువులో నిమజ్జనం చేసేందుకు రెండు భారీ



నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



క్రేన్లను ఏర్పాటు చేశారు. భారీ వినాయకులను క్రేన్ల సాయంతో చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. చిన్న గణపతులను ట్రాక్టర్ నుంచే మున్సిపల్ సిబ్బంది చెరువులో వేస్తున్నారు. నిమజ్జనాన్ని తిలకించేందుకు ప్రజలు చెరువు వద్దకు భారీగా చేరుకున్నారు. వారి కోసం అధికారులు ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేశారు . జాతీయ రహదారి ప్రక్కనే గల చెరువు వద్దకు చేరే వాహనాలు , జాతీయ రహదారి పై వెళ్లే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు . శోభా యాత్ర వెళ్లే రూట్ లో ఇతర వాహనాలు రాకుండా దారి మళ్లింపు చేస్తున్నారు .

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఘనంగా జర్నలిస్టు డే వేడుక

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి జర్నలిస్టులు

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం : లోకల్ గైడ్ :జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డేని పురస్కరించుకుని శనివారం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసిన ఆయన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి పలువురు జర్నలిస్టులకు పాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో విలువలతో కూడినదని, సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అనునిత్యం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లు జరిగినప్పుడు, అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినప్పుడు, దోపిడీ పెరిగిపోయినప్పుడు జర్నలిస్టులు వాటిపై అక్షర యుద్ధం చేయాలని, వ్యవస్థను, వ్యక్తులను గాడిలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. మారుతున్న కాలనుగునంగా జర్నలిస్టు వృత్తిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, వృత్తి నియమాలను పాటిస్తూ విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వాన్ని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నామని, వివిధ అభివృద్ధి పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు. మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతీ అంశంపై దృష్టి సారించామని, నియోజకవర్గ అభివృద్ధికి జర్నలిస్టుల సూచనలు, సలహాలు కూడా అందించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో చెప్పామని, అనునిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు ఆరోగ్యాల పట్ల, కుటుంబాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎంతో కాలంగా విలేకరులు ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించేందుకు కృషి మొదలు పెట్టామని, దీనిపై ఇప్పటికే కలెక్టర్ తో పలు దఫాలుగా చర్చించామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నింస్తామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ఇంటి జాగా వచ్చేందుకు తన వంతు ప్రయత్నం తప్పకుండా ఉంటుందని, దీనిలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. నాగాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విలేకరులు మోటమర్రి రామకృష్ణ, జనుమాల రమేష్, పండా సత్యానంద్, కాగితపు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరావు, కల్లోజి శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, శశి, గోవింద్, సతీష్, నరసింహారావు, రాజేష్, ఈశ్వర్, నవీన్ కుమార్ అనుపమ వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): యువనేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొని మరింత బలపడిందని, త్వరలోనే మళ్లీ పుంజుకుని అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ మార్గదర్శకత్వంలో కార్యకర్తలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగమేనని, త్వరలోనే ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

## సమయ పాలన పాటించకుంటే కట్టిన చర్యలు రికార్డులను పరిశీలించిన వైద్యా అధికారి రవి కుమార్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 07 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని డిప్యూటీ డి ఎంఎచ్ఓ కార్యాలయనీ జిల్ల వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పరిధిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు.

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

కుటుంబ సభ్యులను

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 07 (కల్వకుర్తి) కల్వకుర్తిలో పట్టణానికి చెందిన బాలయ్య తన కొడుకు బీరయ్య చేతిలో హత్యకు గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని మృత దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పాముకాటు గురై చికిత్స పొందుతున్న యువకులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సమాజంలో ఇలాంటి సంఘటనలు ఘోరాలు ఎక్కువ జరుగుతున్నాయి అని దయచేసి కుటుంబ సభ్యులు ఎలాంటి సమస్యలు ఉన్న సామ రస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, భగత్ సింగ్, కిషోర్ ,వరుణ్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఉపాధ్యాయులే కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 07 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సదానందం గౌడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మేకల రాజేందర్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి గొప్ప గౌరవం కలదు.అని గురు శిష్యుల బంధం మహెూన్నతమైనది. సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్ నుంచి వైస్ చాన్సులర్ గా ,దేశభక్తినిగా , రష్యా దేశానికి రాయబారిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించడం జరిగింది అని కరస్పాండెంట్ మేకల రాజేందర్ అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సదానందం గౌడు మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా ,ఏమీ ఆశించకుండా , తనను మించిన వారు తన శిష్యులు కావాలని మనసారా దీవించే విశాల హృదయం గరువుదని తాను కరిగిపోతూ కొట్లాదిమంది హృదయాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించే త్యాగమూర్తులే అధ్యాపకులని, విద్యార్థులు దేశ భవిష్యత్తుకు,నవ సమాజ నిర్మాణ కర్తలని విద్యా , విజ్ఞానం ,చదువు, సంస్కారం, క్రమశిక్షణ,దేశభక్తిని విద్యార్థుల్లో కల్గించి వాళ్ళ సర్వతో ముఖాభిద్ధికి జీవితాన్ని అంకితం చేసేవారే గురువులని సదానందం గౌడు పేర్కొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకులను శాలువా, మెమొంటోలతో ఘనంగా విద్యార్థులు సన్మానించారు. కళాశాల అధ్యాపకులు నవీన్ కుమార్ ,యాదయ్య,ప్రభాకర్ గౌడ్, మొగులయ్య, శ్రీశైలం గౌడు, రామకృష్ణ , శ్రీనివాస్, బాలరాజ్ , ఉమేష్ ,,హుస్సేన్ భాగ్యలక్ష్మి, షబానా బేగం, శరత్ కుమార్ పాల్గొన్నారు .

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

ఆదివారం - 07 - సెప్టెంబర్ - 2025

# రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయునికి సన్మానం



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 07 (కల్వకుర్తి) తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చిల్కం బాలస్వామి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఉప్పల్ (బాలుర) లో, పనిచేస్తున్న డా" చిల్కం బాలస్వామి పిజిటి తెలుగు, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. డా" చిల్కం బాలస్వామి తెలంగాణ రాష్ట్ర గురుకులాల్లో 18 సంవత్సరాల బోధనానుభవం గల ఉత్తమ ఉపాధ్యాయులు, నిరంతర అధ్యయనంతో ఆణిముత్యాలాంటి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత వారికి దక్కుతుంది. ఆయనకు కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబంలో చిల్కం చంద్రయ్య, పార్వతమ్మ దంపతులకు తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలో జన్మించారు. పదవ తరగతి పూర్తికాగానే తెలంగాణ సారస్వత పరిషత్తులో ఇంటర్, డిగ్రీ, పీజీ, టిపిటి, ఏకంగా 8 సంవత్సరాలు విద్యను అభ్యసించి డా, సినారె చేతుల మీదుగా సర్వప్రథముడుగా, డిగ్రీ,పీజీలో పురస్కారాలు పొంది, 2006 - 2025 వరకు బిసి గురుకులాలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై పాటుపడ్డారు.వారి విశిష్ట సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం వారిని సన్మానించడం ద్వారా, గ్రామానికి, మండలానికే వన్నె తెచ్చారని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మరియు గ్రామ ప్రజలు ఆనందాన్ని శనివారం వ్యక్తం చేశారు.

# జీ ఎస్ టీ తగ్గింపు పై హర్షం వ్యక్తం దేశప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన చర్ల మండల పార్టీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ మాట్లాడుతూ దేశ ప్రజలకు మోడీ అందిస్తున్న దసరా, దీపావళి కానుక అని అన్నారు. జీవిత ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టి రద్దుచేస్తూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకువచ్చారని, తెలిపారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు నిత్యవసర వస్తువులుపై అదనపు భారం పడకుండా ప్రతి కుటుంబంలో ఆనందం చూడాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ దసరా దీపావళి కానుకగా ప్రతి కుటుంబంలో వెలుగులు నింపారని అన్నారు. ఆరోగ్య బీమాపై ఎటువంటి అదనపు భారం పడకుండా మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలకు ఇది ఒక శుభవార్త అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబా ఫహీం, ఉపాధ్యక్షులు గంజి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు, కార్యదర్సులు కుప్పా మాధవరావు, ముత్తారపు శ్రీనివాస చారి, ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మరాజు, ట్రెజరర్ మడి శంకర్, బంద మధు, చుక్కా శివ, చింతూరి విశ్వనాధ్, వెంబడి రమేష్, వీ నాగశ్వేరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి లో దారుణం తండ్రిని హతమార్చిన కుమారుడు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 07 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణానికి చెందిన బాలయ్యను కుమారుడు బీరయ్య కర్రతో తలపై కొట్టి హత్య చేశాడు.తండ్రి డెడ్ బాడీని వంగూరు మండలం డిండి చింతపల్లి దుందుభి వాగులో పడేసిన కుమారుడు కల్వకుర్తి లో వ్యవసాయ పొలంలో తండ్రిని కన్న కొడుకు కొట్టి చంపిన సంఘటన కలకలం రేపింది .కల్వకుర్తికి చెందిన బాలయ్య తన వ్యవసాయ పొలంలో ఉండగా అతని కుమారుడు బీరయ్య గురువారం రోజున కట్టేతో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం కారు డిక్కీలో వేసుకుని వంగూరు మండలం డిండి చింతపల్లి దుందుభి నదిలో తండ్రి శవాన్ని వేశాడు, బీరయ్య ని అదుపులో తీసుకుని విచారించగా తండ్రిని హత్య చేసి దుందుభి నదిలో వేసినట్లు ఒప్పుకున్నాడు, బాలయ్య డెడ్ బాడీ కొరకు కల్వకుర్తి పోలీసులు సహాయంతో ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామంలో గ్రామ సమీపంలో దుందుభి నది నుండి బాలయ్య డెడ్ బాడీని బయటికి తీశారు. తల లేకుండా మొండంతో కూడిన మృతదేహం దొరికింది. బాలయ్య తల కోసం పోలీసులు దుందుభి నదిలో గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.బీరయ్య కూతురు మూడు నెలల క్రితం ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో తన కూతురు చనిపోవడం కారణం తండ్రి బాలయ్యనే అని కోపంతో తండ్రిని వ్యవసాయ పొలంలో హతమార్చినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భవన కార్మికుల సంక్షేమ నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 06 (కల్వకుర్తి) కల్వకుర్తి మండలం లోని తోటపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక గ్రామ కమిటీ సమావేశం కల్వకుర్తి పట్టణంలోని సి ఐ టి యూ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులు పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలని చూస్తున్నదని అది జరుగుతే కార్మికులకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు 10 లక్షల పెంచాలని సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలని అదేవిధంగా పెళ్లిళ్ల కాన్పులకు ఇచ్చే కానుకలు లక్ష రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు ప్రమాదవశాత్తు కిందపడి కాళ్లు చేతులు విరిగిపోతే డబ్బులు రావడం లేదని చనిపోతేనే కాకుండా ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలి పనులు చేయలేని స్థితిలో ఉన్న కార్మికులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సంక్షేమ బోర్డు నిధులనుండి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి కమిటీ ఉపాధ్యక్షుడు రాజు మరియు తోటపల్లి గ్రామ అధ్యక్షులు శేఖర్ కార్యదర్శి బంగారి సభ్యులు రాజు బాలస్వామి భాస్కర్ రుక్మాంగ కృష్ణయ్య తిరుపతి బాలస్వామి దశరథం శంకర్ పాల్గొన్నారు.

# మందకృష్ణను మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన నాతరి స్వామి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తాండూర్ మండలం సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వికలాంగుల పెన్షన్ ల పెంపు ఆందోళన సమావేశానికి ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ శనివారం హాజరయ్యారు.అనంతరం కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి నివాసంలో భోజనం చేసి జైపూర్ సమావేశానికీ బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లారపు చిన్న రాజం,ఎం ఆర్ పి ఎస్ మంచిర్యాల జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు రామగిరి మహేష్,ఆయిల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత రాంపల్లి రేణుకకు సన్మానం



నార్కెట్పల్లి సెప్టెంబర్ 6 ( లోకల్ గైడ్): నార్కెట్పల్లి మండలం తొండలవాయి గ్రామంలో పనిచేస్తున్న రాంపల్లి రేణుకకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల తొండలవాయి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ చింత సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన రేణుక గారిని శాలువాతో సన్మానించి మన తొండలవాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం చాలా సంతోషం ఇంకా మరెన్నో అవార్డులు అందుకోవాలని మన గ్రామం పేరు రాక్షసయలు తీసుకుపోవాలని అదేవిధంగా విద్యార్థులను మంచి ఉన్నత స్థానాలకు తీసుకపోయే విధంగా విద్యను అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ బెల్లి ఎర్రగోపాల్ యువ నాయకులు చింతా విక్రం, రాము, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, అయేషా, విజయలక్ష్మి, కృష్ణ, సైదులు, రమాదేవి, రుక్సానా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుడా ప్రజలందరినీ చల్లంగా చూడయ్యా

## మహిళార్ దేవ్ పల్లి డివిజన్లో

## వినాయక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): విఘ్నేశ్వరుడా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దీవిస్తూ చల్లంగా చూడయ్యా అంటూ బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి, మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11 రోజులు ఘనంగా పూజలు అందుకొని నిమ్మజనానికి బయలుదేరుతున్న గణనాధులకు శనివారం డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో జరిగిన వినాయక పూజల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. నిమజ్జనానికి బయలుదేరుతున్న గణనాధులకు ఆయన స్వాగతం పలికారు. అదేవిధంగా మండప నిర్వాహకులకు నిమర్జనానికి సంబంధించి యువకులకు తగిన సలహాలు సూచనలు చేస్తూ పండుగను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో నిమర్జనం వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

# కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల వేగవంతం పై కలెక్టర్ ఆదేశాలు,

**నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు,**

**ప్రతి వారం పనుల పురోగతి నివేదిక తప్పనిసరి,**

**గ్రామాభివృద్ధి పనుల నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని స్పష్టం చేసిన,**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో అత్యంత వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.శనివారం



అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి వారం పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని సూచించారు. పనులపై నిర్లక్ష్యం కనబరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో జరుగుతున్న ఇండివిజువల్ బెనిఫిట్స్, ఇందిరమ్మ ఇల్లు, ఎంప్లాయిమెంట్, వర్క్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్ ఆర్ అండ్ బి రోడ్ సోలార్, నాలుగు లైన్ రహదారి పనులు, పాల శీతలీకరణ కేంద్రం, యూనియన్ బ్యాంకు-పోస్ట్ ఆఫీస్, కొత్త అంగన్వాడి భవనం, పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణాలు తదితర ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, నిర్మాణాల వేగవంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రత్యేకంగా గ్రామానికి అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారించాలని, ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు త్వరితగతిన ఈ సౌకర్యాలను పొందేలా చర్యలు తీసుకోవాలని శాఖల వారీగా పనుల గడువులు నిర్ణయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో వంగూరు మండలంలోని పలు శాఖల అధికారులు పాల్గొని, ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. గ్రామాభివృద్ధి ప్రాజెక్టులను సమర్ధవంతంగా పూర్తి చేసి, కొండారెడ్డిపల్లిని అభివృద్ధి నమూనా గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ విజయ్ కుమార్, కల్వకుర్తి ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, ఎల్ డి ఎం శ్రీనివాసులు బ్యాంక్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం



లోకల్ గైడ్ : బంట్వారం నేడు(ఆదివారం) 07.09.2025 ఉదయం 11.00 గంటల నుంచి 2:00 గంటల వరకు బంట్వారం మండలంలోని 33/11 సబ్ స్టేషన్ తొర్మామిడి సబ్ స్టేషన్, మార్పల్లి మండలంలోని 33/11కల్కోడ సబ్ స్టేషన్ పరిధి లోని గ్రామాల్లో లైన్ మైంటైనెన్స్ కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుంది.వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించగలరు.భాను ప్రసాద్

# మార్కండేయనగర్ లడ్డూ రూ.75 వేలకు లడ్డూను దక్కించుకొన్న పగిడిమర్రి ప్రవీణ్ కుమార్



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మార్కండేయ నగర్ లో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూని రూ.75 వేలకు పగిడిమర్రి ప్రవీణ్ కుమార్ దక్కించు చేసుకున్నారు. లడ్డును కైవసం చేసుకునేందుకు అనేకమంది పోటీ పడినప్పటికీ అందరికంటే అధికంగా పాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు గద్ద కృష్ణ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ,గద్ద యాదగిరి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్, ప్రధాన కార్యదర్శి, యాదగిరిభాస్కర్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, స్థానికులు, పెద్దలు మునగపాటి విష్ణు, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, వరకాల చందు, లింగం, మల్లేష్, భానుచందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు 6000 పెన్షన్ ప్రభుత్వం ప్రకటించాలి



మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 6(లోకల్ గైడ్):నవాబ్ పేట్/వికలాంగులకుచేయూత పెన్షన్ల పెంపుకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెన్షన్ పెంచాలని అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధం కొనసాగిస్తామని మందకృష్ణ మాదిగ ప్రకటించిన సందర్భంగా తీసుకున్న ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయడం కోసం మండలం కేంద్రంలో వికలాంగుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి బొర్ర బిక్షపతి మాదిగ, ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 పెంచాలని చేయూత పెన్షన్ దారులకు 2000 పెన్షన్ నుండి 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 8న చలో కలెక్టరేట్ ముట్టడి (మహాధర్నా) పెద్ద ఎత్తున వేలాది మందితో జయప్రదం చేయాలని శనివారం మండల కేంద్రంలోని వికలాంగులు పెన్షన్ దారులతో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్, కారుకొండ వెంకటయ్య, వీరేష్, జైపాల్ రెడ్డి, నరసింహ, శ్రీను, సాబేరా రాజయ్య,సుధాకర్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలి

## ఖమ్మం ఖిల్లా జాఫర్ బావిలను క్షేత్ర స్థాయిలో సందర్శించి, రోప్ వే నిర్మాణ పనుల ప్రాంతాలను పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం : లోకల్ గైడ్:ఖమ్మం జిల్లాను పర్యాటక రంగంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణ ప్రాంతం, జాఫర్ బావి మరింత సుందరీకరణ కోసం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. రోప్ వే నిర్మాణ సంస్థ కు పలు సూచనలు చేశారు. కావలసిన వనరులు ఏర్పాటు చేశామని పనులు త్వరితగతిన ప్రారంభించాలని టూరిజం శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. పర్యటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటు ఉండాలని అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు. ప్రతి కట్టడం పాత చరిత్ర ఆనవాలు పోలి ఉండేలా చూడాలన్నారు. ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి



నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. సాయంత్రం ఆకర్షణీయమైన లైటింగ్ తో అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చు అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తఫానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి**

**వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



ఖమ్మం : లోకల్ గైడు :పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆర్యోగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసీహెచ్, ఎన్సీడీ, ఈడీడీ రిజిస్టర్ లను పరిశీలించారు. టీబీ సాంపిల్స్ కలెక్షన్స్ గురించి ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ కె రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499